

# మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి

## మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మపురి,ప్రభాతవార్త
కొద్ది రోజుల్లో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో శనివారం సమావేశం నిర్వహించారు.

2

కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 01, ఫిబ్రవరి 2026 16 పేజీలు




2 లో..

# ఎటూ తేలని బీ ఫాం

# ఉత్కంఠ

మూడు ప్రధాన పార్టీల నిర్ణయం ఒకటే
3 వ తేదీ వరకు బి ఫామ్ లు ఇవ్వమంటున్న కాంగ్రెస్ బిజెపి బి ఆర్ఎస్ పార్టీలు
ఒక్కొక్క అభ్యర్థి 2 నుండి 3 నామినేషన్లు దాఖలు
బిఫామ్ ఇస్తే పార్టీ గుర్తు లేదంటే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ
ఇప్పటికీ ఎటు తేలని చిక్కుముడి
నిరుత్సాహంలో ప్రధాన పార్టీల నాయకులు
అయోమయంలో కౌన్సిలర్ అభ్యర్థులు

## మీ బీఫామ్ ఎవరే చెంతకు పోతుందో

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త
మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసే కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్లు వేశాము కానీ మనకు పార్టీ టికెట్ వస్తుందో లేదో అంటూ అయోమయంలో ఊగిసలాడుతున్నారు. ఎప్పుడు ఎప్పుడు అని ఎదురు చూస్తున్నా పురపాలక సంఘల ఎన్నికల నోటిఫికేషన్ వెలువాడడంతో కౌన్సిలర్ గా పోటీ చేసే ఆశావాహులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.కానీ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జగిత్యాల లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులు అసలు టికెట్ వస్తుందా రాదా ప్రచారం చేసుకోవడం మా వద్ద అనే సందిగ్ధంలో ఉన్నారు.కౌన్సిలర్ గా పోటీ చేసే అభ్యర్థులు గత 20 రోజుల నుండి ముమ్మరంగా ప్రచారాలు చేస్తూ ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి అనేకల కాలుగా హామీలు ఇస్తూ వారి వారి గెలుపు కోసం సర్వ విదాలుగా ప్రయత్నాలు మొదలు పెట్టినారు.కానీ రాష్ట్రంలో లేని రాజకీయం నడుస్తుంది అనడానికి నిదర్శనం జగిత్యాల కాంగ్రెస్ పార్టీ అని చెప్పక తప్పదు.

జగిత్యాలలో గత నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న తాటిపర్తి జీవన్ రెడ్డి గెలుపు ఓటములతో పాటు అనేక పదవుల లో పనిచేసే నియోజకవర్గం అభివృద్ధి తో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేసినాడు. అంతేకాకుండా తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ధర్నాలు రాష్ట్ర రోకోలతో పాటు కేసులు నమోదు




2 లో..

# 'డమ్మీ'లుగానే మేయర్లు?

పీఠం ఒకరిది.. పెత్తనం మరొకరిది!
రామగుండం లో దశాబ్ద కాలంగా అదే తీరు
శాసనసభ్యుల నీడలో నగరపాలన
ఆధిపత్య పోరులో బలిపశువులవుతున్న ప్రథమ పౌరులు!

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం నగరపాలక సంస్థలో మంత్రాలు చదివేది ఒకరు.. మంత్రదండం తిప్పేది మరొకరుఖి అన్న చందంగా రాజకీయం సాగుతోంది. 2014లో కార్పొరేషన్‌గా ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు, మేయర్ పీఠం ఎక్కిన వారు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోలేక, స్థానిక ఎమ్మెల్యేల కనుసన్నల్లో మెలిగే ఖిబొమ్మఖిలుగానే మిగిలిపోతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికార పీఠంపై కూర్చున్న ప్రథమ పౌరుడి కంటే, పక్కనే ఉండి చక్రం తిప్పే ఖిశాసనఖి కర్తలదే పైచేయి అవుతోందని నగర ప్రజలు చర్చించుకుంటున్నారు.




2 లో..

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

## తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:
హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఐఎఎస్‌స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహణపై శనివారం అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫెరెన్సు నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అన్ని జిల్లాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్

# ఎటు తేలని బీఫామ్ ఉత్కంఠ

(మొదటి పేజీ తరువాయి..)

జైలు శిక్ష అనుభవించినాడు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు జడ్చర్ల ఎమ్మెల్యేగా ఉన్న జీవన్ రెడ్డిని మాజీ సీఎం కేసీఆర్ బి ఆర్ఎస్ పార్టీలోకి మంత్రి పదవి ఇస్తానని ఆహ్వానించగా అక్కర లేదని పార్టీ కి విధేయుడుగా సిద్ధాంతాన్ని నమ్ముకొని కాంగ్రెస్ పార్టీలో ఉన్నాడు తప్ప ఏ పార్టీ మారలేదు. జీవన్ రెడ్డి 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో పోటిపాడు తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం తప్ప ఎ లాంటి మాయ మాటలు కానీ అబద్ధాలు కానీ ఇతర పార్టీల వైపు చూడడం కానీ ఇప్పటికి జరగలేదు.కాగా రెండు సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక జగిత్యాల ఎమ్మెల్యేగా గెలిచిన వైద్యులు సంజయ్ కుమార్ చెప్పా పెట్టకుండా కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడంతో ఏ సంఘటనను మాజీ మంత్రి జీవన్ రెడ్డికి తీవ్రంగా వ్యతిరేకించారు. అప్పటినుండి ఇప్పటివరకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం లేని వ్యక్తి కాంగ్రెస్ పార్టీలో పలు విషయాలలో తల దృశ్యం ఏమిటని మున్సిపల్ ఎన్నికలలో టికెట్ల విషయంలో తనకు కావాలని అనడం ఎంతవరకు సమంజసం అని మొదట అతని ఏ పార్టీ చెప్పాలంటూ బహిరంగంగానే ప్రశ్నల వర్షం కురిపిస్తున్నాడు. దీంతో కాంగ్రెస్ సాధిస్తాను ఏమి చెప్పలేక కాలయాపన చేసుకుంటూ వస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ రాగానే జగిత్యాల రాజకీయం వేడెక్కింది జగిత్యాల మున్సిపాలిటీలో 50 వార్డులు ఉండగా ఎమ్మెల్యే సంజయ్ కి సగం మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంఘం టికెట్లు ఇవ్వాలని అధిష్టానం అభిప్రాయపడగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి ససేమేరా అంటూ నాకే మొత్తం 50 టికెట్లు నాకే కావాలని అధిష్టానం పై తీవ్ర ఒత్తిడి తీసుకువస్తున్నారు. అధిష్టానం మాత్రం సరి సగం సగం ఇద్దామని లేదా జీవన్ రెడ్డికి 35 ఎమ్మెల్యే సంజయ్ కు 15 టికెట్లు ఇద్దామని నిర్ణయించాలా మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆ విషయాన్ని కూడా అంగీకరించడం లేదు దీంతో ఏమి చేయాలో కాంగ్రెస్ ఇస్తానని అర్థం కాక సంవత్సరాలుగా పోటీ చేసే అభ్యర్థులకు బీఫారాలు ఇవ్వడానికి ఆలస్యం చేస్తున్నారు జగిత్యాల జిల్లాలో 5 మున్సిపాలిటీలు ఉన్నాయి. జగిత్యాల కోరుట్ల మెట్పల్లి రాయికల్ ధర్మపురి ఉన్నాయి. కాగా జగిత్యాల మున్సిపాలిటీలో 50 వార్డులు ధర్మపురి మునిస్పాట్లో 15 వార్డులు రాయికల్ మున్సిపాలిటీలో 12 వార్డులు కోరుట్ల మున్సిపాలిటీలో 33 వార్డులు మెట్పల్లి మున్సిపాలిటీలో 26 వార్డులు ఉండగా మొత్తం 136 వార్డులు ఉన్నాయి. కాగా ఈ ఎన్నికలకు 379 మంది అధికారులు ఎన్నికలు నిర్వహించనున్నారు. జిల్లాలో ఎన్నికల నామినేషన్ కేంద్రాలు జగిత్యాల మున్సిపాలిటీలో 17 ,రాయికల్ మున్సిపల్ లో 4 ధర్మపురి మున్సిపాలిటీలో 5 , కోరుట్ల మున్సిపాలిటీలో 11 మెట్పల్లి మున్సిపాలిటీలో 9 నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాలు జగిత్యాల 149 రాయికల్ 24 ధర్మపురి 29 , కోరుట్ల 27, మెట్పల్లి 29 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కాగా జగిత్యాల జిల్లాలో 2,31627 మంది ఓటర్లు ఉన్నారు. అందులో జగిత్యాల 94800 ,ధర్మపురి 14037, రాయికల్ 13084 ,కోరుట్ల 63057 ,మెట్పల్లి 46201 మంది ఓటర్లు ఉన్నారు . కాగా మున్సిపల్ ఎన్నికల పోటీ చేసే ఆశావాహులు తమ తమ వార్డులలో గత 20 రోజుల నుండి సన్నాక సమావేశాలు ఏర్పాటు చేసి మహిళా సంఘాలకు కుల సంఘాలకు పలు అనేక రకాల హామీలు ఇస్తున్నారు. వార్డులలో ప్రధాన పార్టీల అభ్యర్థులు కాంగ్రెస్ బిజెపిపార్టీల మధ్య తీవ్ర పోటీ ఉండడంతో పాటు ఒక్కొక్క వార్డులో సిద్ధంగా ఉండగా అభ్యర్థులు ఎంపిక చాలా ఇబ్బందిగా మారింది. కాంగ్రెస్ బిజెపి ప్రధాన పార్టీలలో ఒక్కొక్క వార్డులో 3నుండి 6 మంది పోటీ చేయడానికి కౌన్సిలర్ అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారు. ఒక్కొక్కరు సుమారుగా 20 లక్షల నుండి 50 లక్షల వరకు ఖర్చు చేయడానికి కూడా వెనకంజ వేయమని పేర్కొంటున్నారు. గత 20 రోజుల నుండి కౌన్సిలర్గా పోటీ చేసే అభ్యర్థులు వాడవాడల్లో తిరుగుతూ ఇంటింటికి చెప్పుతూ మేము పోటీ చేస్తున్నామని నాకు ఈసారి ఓటు వేయాలని ప్రచారాలు మొదలు పెట్టినారు.మహిళా సంఘాలను కుల సంఘాలను మచ్చగా చేసుకొని వారికి సంఘ భవనాలను కట్టిస్తానని రోడ్డు డ్రైనేజీలు విద్యుత్ దీపాలు ఎలాంటి లాభాలు లేకుండా పనులు చేస్తామని హామీ ఇస్తున్నారు. ప్రతిరోజు పరిస్థితి ఏలాంటి సమస్యలు లేకుండా ఒకవేళ ఏదైనా సమస్య ఉంటే పరిష్కరించే బాధ్యత నాని హామీలు ఇస్తున్నారు .. ఏదేమైనా మున్సిపల్ పోటీ చేసే కౌన్సిలర్ అభ్యర్థులు డబ్బుతోనే కాకుండా మంచితనంతో ఉన్నామని అనేక రోజులుగా వార్డులలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ప్రజలు మాకు ఓటు వేసి ఆశీర్వదిస్తారని ఎవరికి వారు ఊహించుకుంటున్నారు. .కౌసల్ అభ్యర్థులు నామినేషన్లు వేశారు కానీ బి పాము ఎవరికి వాస్తాయో తెలియక సతమతం పడుతున్నారు. ఒకవేళ బీఫాము రాలేదు స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉందామా అని ఎటు తేల్చుకోలేక పూర్తి స్థాయిలో ప్రసారం మొదలు పెట్టక ఎవరికి చెప్పుకో వాలో తెలియక అనేకమంది కౌన్సిలర్ అభ్యర్థులు మదన పడుతున్నారు. జగిత్యాల కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి టికెట్లు పంపకాల విషయంలో టికెట్లు ఎవరికి ఇవ్వాలో కాంగ్రెస్ అధిష్టానం సతమత పాడుతుంటే బీజేపీ బిఆర్ఎస్ పార్టీలో కూడా బీఫాంలో ఈనెల మూడో తారీకు రోజుని ఇస్తామని అనడంతో ఆయా పార్టీల కౌన్సిలర్ అభ్యర్థులు ఎవరికి టికెట్ వస్తదో ఎవరికి రాధో అని అయోమయంలో పడ్డారు. ఏది ఏమైనా మున్సిపల్ ఎన్నికలలో కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేసే అభ్యర్థులు టికెట్లు విషయంలో ఎవరికి వస్తాయో ఎవరికి రావో ఇప్పటికి తెలియకపోవడంతో కౌన్సిలర్ గా పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు వేశాము కానీ టికెట్లు వస్తాదో రాదో అని ప్రచారం చేసుకోలేక ఎవరికి చెప్పుకోలేక సతమత పడుతున్నారు.




# 'డమ్మీ'లుగానే మేయర్లు?

## తొలి నుంచీ తలనొప్పులే

రామగుండం కార్పొరేషన్ ఏర్పడ్డాక జరిగిన మొదటి ఎన్నికల్లోనే ఆధిపత్య పోరుకు పునాదులు పడ్డాయి. తొలి మేయర్గా బాధ్యతలు చేపట్టిన కొంకటి లక్ష్మీ ౖనారాయణ అనుభవం ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం. అప్పట్లో అధికార పార్టీ లోనే ఉన్నప్పటికీ, నాటి ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణతో ఆయనకు పొసగలేదు. అభివృద్ధి పనుల విషయంలోనూ, అధికారుల బదిలీల్లోనూ ఎమ్మెల్యే జోక్యం పెరగడం.. మేయర్ దానిని ప్రతిఘటించడం చిలికి చిలికి గాలివానలా మారింది. ఫలితంగా, సొంత పార్టీ కార్పొరేటర్లనే ఎమ్మెల్యే పావులుగా వాడుకుని, మేయర్పై ఖిఅవిశ్వాస తీర్మానంఖి ప్రవేశపెట్టారు. 2018లో జరిగిన ఈ రాజకీయ భూకంపం రామగుండం చరిత్రలో ఒక నల్లని మచ్చగా మిగిలిపోయింది. ఆనాడు మేయర్ పదవిని కాపాడుకోవడానికి లక్ష్మీ ౖనారాయణ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

### రాజీ పడితేనే పదవి..

కొంకటి నిష్క్రమణ తర్వాత, ఖివిధేయతఖికే పెద్దపీట వేస్తూ జాలి రాజమణిని మేయర్ పీఠంపై కూర్చోబెట్టారు. ఈమె హయాంలో మేయర్ కార్యాలయం కంటే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికే ప్రాధాన్యత పెరిగిందన్న విమర్శలు వచ్చాయి. మేయర్ స్వతంత్రంగా ఒక ఫైలుపై సంతకం చేయాలన్నా ఖిపైవారిఖి అనుమతి తప్పనిసరి అనే సంస్కృతి బలంగా నాటుకుపోయింది. 2018 నుండి 2020 వరకు ఆమె పదవిలో ఉన్నప్పటికీ, కార్పొరేషన్ పాలనలో ఆమె ముద్ర కంటే ఎమ్మెల్యే ముద్రే స్పష్టంగా కనిపించింది.

### పాత సీసాలో కొత్త మద్యం!

2020 ఎన్నికల తర్వాత డా. బింగి అనిల్ కుమార్ మేయర్గా బాధ్యతలు చేపట్టారు. విద్యావంతుడు, సౌమ్యుడైన అనిల్ హయాంలోనైనా మేయర్ పదవికి గౌరవం దక్కుతుందని ఆశించిన వారికి నిరాశే ఎదురైంది. అప్పటి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హయాంలోనూ ఖిషాడోఖి మేయర్ల పెత్తనం సాగిందనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా నిధుల కేటాయింపులో మేయర్కు కాకుండా, ఎమ్మెల్యే అనుచరులైన కార్పొరేటర్లకే ప్రాధాన్యత దక్కడం విడ్డూరం.రాష్ట్రంలో ప్రభుత్వం మారినప్పుడల్లా లేదా ఎమ్మెల్యే మారినప్పుడల్లా మేయర్లు తమ ఉనికిని కాపాడుకోవడానికి పడరాని పాట్లు పడాల్సి వస్తోంది.

### సర్దుబాటు చేసుకున్న అనిల్..

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటం, ఎమ్మెల్యేగా మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ బాధ్యతలు చేపట్టడంతో.. మేయర్ అనిల్ కుమార్ తన పదవిని కాపాడుకోవడానికి సర్దుబాటు ధోరణిని అవలంబించక తప్పని పరిస్థితి ఏర్పడింది.

### మేయర్ పదవి ఎందుకు డమ్మీ అవుతోంది?

రామగుండంలో మేయర్లు బలహీనపడటానికి ప్రధానంగా మూడు కారణాలు కనిపిస్తున్నాయిఆర్థిక నియంత్రకార్పొరేషన్ నిధుల వినియోగంలో ఎమ్మెల్యేల సిఫార్సు లేనిదే రూపాయి కదలని పరిస్థితి.కార్పొరేటర్ల గ్రూపులుఎమ్మెల్యేలు కార్పొరేటర్లను తమ గుప్పిట్లో ఉంచుకుని, మేయర్పై ఒత్తిడి పెంచడం లేదా అవిశ్వాస భయం చూపడం.అధికారుల తీరుఉన్నతాధికారులు సైతం మేయర్ ఆదేశాల కంటే ఎమ్మెల్యేల ఆదేశాలకే ప్రాధాన్యత ఇస్తుండటం.

### అభివృద్ధికి గ్రహణం!

ఈ ఆధిపత్య పోరులో నష్టపోతోంది మాత్రం సామాన్య ప్రజలే. మేయర్ ఒకరు, ఎమ్మెల్యే మరొకరు అన్నట్లుగా ఉంటే పనులు వేగంగా జరుగుతాయి. కానీ, ఇద్దరి మధ్య సమన్వయం లేకపోవడం లేదా ఒకరిపై ఒకరు పెత్తనం చెలాయించాలనుకోవడం వల్ల డ్రైనేజీ, తాగునీరు వంటి కనీస సమస్యలు కూడా గాలికి వదిలేస్తున్నారు.మొత్తానికి, రామగుండం నగరపాలక సంస్థలో ఖిప్రథమ పౌరుడుఖి అనే హోదా కేవలం ప్రోటోకాల్కే పరిమితమవుతోందని, అసలు అధికారం అంతా ఎమ్మెల్యేల కనుసన్నల్లోనే నడుస్తోందని గత పదేళ్ల అనుభవాలు స్పష్టం చేస్తున్నాయి. ఇప్పటికైనా మేయర్లు తమకు రాజ్యాంగం కల్పించిన అధికారాలను వినియోగించుకుని స్వతంత్రంగా వ్యవహరిస్తారా? లేక ఖిడమ్మీఖి ముద్రతోనే కాలం వెళ్లదీస్తారా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

ప్రక్రియను మరింత వేగవంతం చేసి, రివిజన్ శాతం పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్మ్యాపింగ్లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి ఇంటి నుండి ఖచ్చితమైన వివరాలు సేకరించాలని అన్నారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ శాతాన్ని పెంచేందుకు బూత్ లెవల్ ఆఫీసర్లు తప్పనిసరిగా ఫీల్డ్ విజిట్ చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల వివరాలను నిర్ధారించి, శాతం పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ బూత్ లెవల్ ఏజెంట్లు ను వెంటనే నియమించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మ్యాపింగ్ సమయంలో తప్పు ఎంట్రీలు, తప్పు లింకింగ్లు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఓటర్ల సౌలభ్యం కొరకు "బుక్ ఎ కాల్ " సదుపాయంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.ప్రతి ఓటరు పేరు సరైన పోలింగ్ స్టేషన్కు మ్యాప్ కావడం ప్రజాస్వామ్యానికి కీలకమని, అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 69. 94 శాతం జరిగిందని తెలిపారు. 100 శాతం పూర్తయ్యేలా అధికారులందరు సమన్వయం తో పని చేసి ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్మ్యాపింగ్ ప్రక్రియ ను మరింత వేగవంతం చేస్తూ అలాగే మ్యాపింగ్ లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, తప్పు ఎంట్రీ లు జరగకుండా ప్రతి ఓటరు మ్యాప్ అయ్యేవిధంగా ప్రతి ఇంటినుండి ఖచ్చితమైన మరియు నిర్దిష్టమైన వివరాలు సేకరించేలా అన్ని స్థాయి ల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి. ఎస్. లత, జగిత్యాల, మెట్ పెల్లి ఆర్డీవోలు మధు సూదన్, శ్రీనివాస్,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు హకీమ్, తహసీల్దార్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి..)



మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 15 వార్డులకు సంబంధించి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల పేర్లను ఖరారు చేశారు. ఈ సందర్భంగా కొప్పులేశ్వర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలదీయాలని అన్నారు. కెసిఆర్ కు సిట్ నోటీసులు జారీ చేసి, విచారణకు పిలవడాన్ని బిఆర్ఎస్ పక్షాన నిరసన కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపు నిచ్చారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు తెలిపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు, మున్సిపాలిటీ ఇంచార్జ్ రఘువీర్ సింగ్,స్థానిక. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న నాంపల్లి ఫౌండేషన్

**-మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ**
**-ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటాం**
**-నాంపల్లి స్వామి, నాంపల్లి సంపత్ కుమార్**

జూలపల్లి,ప్రభాతవార్త:



తెలుకుంట గ్రామంలో ఇటీవల మృతి చెందిన మల్లారపు నంబయ్య, దొంత చెంద్రయ్య కుటుంబాలను నాంపల్లి చెంద్రమ్మ ఫౌండేషన్ సభ్యులు శనివారం నాడు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఫౌండేషన్ అధ్యక్షులు నాంపల్లి స్వామి ఆధ్వర్యంలో మానవతా దృక్పథంతో స్పందించి, బాధిత కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యాన్ని పంపిణీ చేయడం జరిగింది.ఈ సేవా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ పాల్గొని, ఆపద సమయంలో నిరుపేద కుటుంబాలను ఆదుకుంటున్న ఫౌండేషన్ సేవలను ప్రత్యేకంగా కొనియాడారు.మరణించిన వ్యక్తుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, భవిష్యత్తులో కూడా తమ వంతు సహకారం అందిస్తామని ఫౌండేషన్ ప్రతినిధులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.నిస్వార్థంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నాంపల్లి స్వామిని, ఫౌండేషన్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మడ్డి నరేష్, గుజ్జేటి శేఖర్,సంగెం వేణుగోపాల్,బొట్ల వెంకటేష్,కోటగిరి శ్రీనివాస్,అడ్డగుంట పరుశరాములు ఫౌండేషన్ సభ్యులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జంతు సంక్షేమ పక్షోత్సవంనిర్వహణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జంతు సంక్షేమ పక్షోత్సవం కార్యక్రమం లో భాగంగా జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల పురానిపేట జగిత్యాల లో జరిగిన కార్యక్రమం అదనపు కలెక్టర్ రెవెన్యూ బి. ఎస్. లత మరియు జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.ప్రకాష్ పాల్గొన్నారుప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 14 నుండి జనవరి 31 వరకు జంతు సంక్షేమ పక్షోత్సవం ను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ బి. ఎస్.లత మాట్లాడుతూ..ఈ పక్షోత్సవం ప్రధాన లక్ష్యం జంతువుల పట్ల మానవీయ దృక్పథాన్ని పెంపొందించడం, జంతు సంక్షేమం, ఆరోగ్యం, సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడం అని ఈ కార్యక్రంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పశువులకు తగిన ఆహారం, నీరు, నివాసం కల్పించడం, వ్యాధుల నివారణ, టీకాల ప్రాధాన్యత, జంతువులపై హింసను నివారించడం వంటి అంశాలపై మాట్లాడారు.పక్షోత్సవంలో భాగంగా విద్యార్థులకు వ్యాస రచన మరియు చిత్రలేఖన పోటీలు వంటి కార్యక్రమాలు నిర్వహించి నట్లు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బి. ప్రకాష్ వివరించారు.జంతువులు మన జీవన భాగస్వాములని, వాటి సంరక్షణ ప్రతి పౌరుని బాధ్యత అని పేర్కొంటూ, ఈ జంతు సంక్షేమ పక్షోత్సవ కార్యక్రమాల్లో ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని అధికారులు కోరారు.ఈ కార్య క్రమంలో సహాయ సంచాలకులు, డాక్టర్ మదన్ మోహన్ , పశు వైద్య అధికారి డాక్టర్ నరేష్ గడ్డం, డాక్టర్ వాసు పావని, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తిరుపతి, రామ కృష్ణ, చంద్ర శేఖర్, ఎల్ ఎస్ ఏ రవీందర్ కార్యాలయ సహాయకులు రాజేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.



# సీఎం కప్ సంబరం

ఫిబ్రవరి 2,3 తేదీల్లో మండల స్థాయి క్రీడా ఎంపికలు
ప్రతిభను చాటేందుకు యువతకు సువర్ణావకాశం
జడ్పీహెచ్ఎస్ మైదానంలో క్రీడా పోటీల హోరు
ఎంపీడీవో పద్మజ,తహశీల్దార్ గిరి,ఎంఈఓ సరస్వతి

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో ఫిబ్రవరి 2, 3 తేదీలలో నిర్వహించనున్న ఖసీఎం కప్ 202526ఖ మండల స్థాయి క్రీడల ఎంపిక పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో పద్మజ, తహసిల్దార్ గిరి అలాగే ఎంఈఓ సరస్వతి పిలుపునిచ్చారు. స్థానిక జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల వేదికగా జరిగే ఈ ఎంపికల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాలలో ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేయడం జరుగుతుందని వారు ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలోని ఆసక్తి గల క్రీడాకారులు ఆయా క్రీడలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ఫారంతో పాటు తప్పనిసరిగా ఆధార్ కార్డును వెంట తెచ్చుకుని, ఉదయం 9 గంటలకే మైదానంలో నివేదించవలసి ఉంటుంది.రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఈ పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని, ఈ ఎంపికల్లో విజేతలుగా నిలిచిన వారు తదుపరి స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారని అధికారులు పేర్కొన్నారు.ఈ క్రీడా పోటీలకు సంబంధించిన ఇతర పూర్తి వివరాల కోసం పిఈటి దాసరి రమేష్‌ను 9490674874 నంబరులో సంప్రదించాలని సూచించారు.మండలంలోని యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ క్రీడా స్ఫూర్తిని చాటాలని కోరుతూ అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# శ్రీ గ్లోబల్ హైస్కూల్లో భరోసా కార్యక్రమం

బుగ్గారం ప్రభాతవార్త:





బుగ్గారం శ్రీ గ్లోబల్ హై స్కూల్‌లో శనివారం రోజున ప్రస్తుత సమకాలిన అంశం మైనర్ బాలికలపై మానవ కామ మృగాల లైంగిక దాడులను గురించి మండల కేంద్రంలో విద్యార్థిని విద్యార్థులచే ప్రభాత్‌బేరి గ్రామ కూడాలిలో మానవహారాన్ని నిర్వహిస్తూ భరోసా కార్యక్రమాన్ని బుగ్గారం ఎస్సై జి .సతీష్ అధ్యక్షతన పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ,పోషకులకు గుడ్ టచ్ బాడ్ టచ్, ఫోక్సో చట్టాలు. గాంజాయి డ్రగ్స్. మొబైల్ యాప్స్ అంశాలను గురించి జాగ్రత్తతో కూడిన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బుగ్గారం సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య, ఉపసర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎం హరీష్,జిల్లా భరోసా సపోర్ట్ పర్సన్ సుజాత, సీనియర్ జర్నలిస్ట్ చుక్క గంగారెడ్డి, లీగల్ అడ్వైజర్ పద్మ, మాజీ సర్పంచ్ మూల సుమలత శ్రీనివాస్ గౌడ్, పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ నక్కరాజు, కరస్పాండెంట్ స్వాతి, వైస్ ప్రిన్సిపల్ పూజ,ఉపాధ్యాయలు తదితరులు పాల్గొన్నారు.

# రెండు కిలోల 340 గ్రాముల వెండి పట్టివేత

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన రగుడు వద్ద ఎస్ ఎస్ టి చెక్ పోస్ట్ వాహన తనిఖీలు లో భారీగా వెండి నీ నోడల్ అధికారిని గీత సీజ్ చేశారు. శనివారం నిర్వహించిన వాహన తనిఖీలలో 2 కిలోల 340 గ్రాముల వెండి పట్టి గొలుసులు జగిత్యాల జిల్లా మెట్ పల్లి గ్రామానికిచెందిన వ్యక్తి టీఎస్ 08 ఎస్ ఎస్ 6726 కారులో అనుమానస్పదంగా తీసుకెళుతున్నట్లు గుర్తించారు. చట్ట పరమైన విధానాల ప్రకారం, ఎస్ ఎస్ టి బృంద ఇన్‌చార్జ్ ఆనంద్, ఏ పీ ఓ సమ క్షంలో, మధ్యవర్తుల (పంచనామా సాక్షుల)



సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు . వెండి పట్టగోలుసుల ఉపయోగ ఉద్దేశ్యం తెలుసుకునేందుకు తదుపరి విచారణ,దర్యాప్తు కొనసాగుతుందని టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు.మున్సిపల్ ఎన్నికల సంద ర్భంగా ఓటర్లను ప్ర లోభ పెట్టడానికి డ బ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# మాజీ చైర్ పర్సన్ కొడుకు మృతి

**-అంత్యక్రియల్లో పాల్గొన్న జువ్వాడి**
**-అంత్యక్రియల కోసం మాలవిరమణ చేసిన కొమిరెడ్డి**

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి తొలి మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్రోళ్ల నర్సు హన్మండ్లు యాదవ్ తనయుడు వంశీ(37) హైదరాబాద్ లోని గచ్చిబౌలి లోని ఫ్లాట్ లో ఆత్మహత్య చేసుకోవడంతో మెట్‌పల్లిలో అతని కుటుంబ సభ్యుల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.కాగా ఆయన అంతక్రియలు శనివారం సాయంత్రం జరిగాయి.అతని మరణవార్త తెలుసుకుని ప్రజలు,వివిధ రాజకీయ నాయకులు తరలివచ్చి అంత్యక్రియాల్లో పాల్గొన్నారు.



### అంతక్రియలకు హాజరైన జువ్వాడి

ఎర్రోళ్ల వంశీ యాదవ్ మరణవార్త తెలుసుకుని హన్మండ్లు యాదవ్ నివాసానికి వచ్చి వంశీ మృతదేహానికి పూల మాల వేసి ఘన నివాళ్లు అర్పించారు.

### శివ మాల విరమణ చేసిన కొమిరెడ్డి



మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములుకు అత్యంత సన్నితుడు ఎర్రోళ్ల హన్మండ్లు యాదవ్ కుమారుడు వంశీ యాదవ్ మరణ వార్త తెలియడంతో కొమిరెడ్డి వి జయ్ ఆజాద్ శివ మాల విరమణ చేసి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపి వంశీ అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు వంట సామాగ్రి దగ్ధం

కాల్వశ్రీరాంపూర్:ప్రభాతవార్త:



మండలంలోని పెగడపల్లి గ్రామంలో గోపగోని స్వామి ఇంట్లో ప్రమాదవశాత్తు శనివారం మంటలు రేగి ఇంట్లో ఉన్న వంట సామాగ్రి బట్టలు పూర్తిగా దగ్ధమైన బాధితుడు తెలిపాడు బాధితునికి నూతన ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా, అదే గ్రామంలోని వేరే వారి ఇంట్లో అద్దెకు ఉంటున్నారు.ఇంట్లోని సరుకులు, బియ్యం,02 టివి లు, నిత్యవసర సామగ్రిలు పూర్తిగా కాలిపోయాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశాడు . అలాగే ఇంటి యజమాని కి సంబంధించినకంగనహాల్ పూర్తిగా దగ్ధమైంది షాపు అధికనష్టం జరిగిందని,వాపోయాడు బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు

# బిఆర్ఎస్ అభ్యర్థులను బెదిరించామని ఎమ్మెల్యే అనడం సరికాదు

### తిరిగి కాంగ్రెస్ గూటికి చేరిన గణేష్

కోరుట్ల, ప్రభాతవార్త :

పట్టణంలోని 8వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు అయిండ్ల గణేష్ శుక్రవారం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కాగా శనివారం ఉదయం కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జువ్వాడి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే కోరుట్ల పట్టణ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని, ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన కాంగ్రెస్ కార్యకర్తలు



టిఆర్ఎస్ పార్టీలో చేరబోరన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ విలేకరులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, తమ కార్యకర్తలు సైతం టిఆర్ఎస్ పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడబోరన్నారు. తాము ఏ పార్టీ నాయకులను బెదిరించలేమని, ప్రజాస్వామ్యంలో పోటీ చేసే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందన్నారు. తమ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఈ ఎన్నికల్లో భారీ విజయాలు సాధించి మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయబోతున్నామన్నారు. అనంతరం నాయకులు అయిండ్ల గణేష్ మాట్లాడుతూ తనకు పార్టీ టికెట్ దక్కదని తనను మాయమాటలతో మభ్యపెట్టి బిఆర్ఎస్ పార్టీలో చేర్పించారని, బిఆర్ఎస్ పార్టీలో ఉండడం తనకు ఇష్టం లేకపోవడంతో మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం తన వంతు కృషి చేస్తానని, వాడు ప్రజల సమస్యల పరిష్కారం తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, అశోక్, భూమయ్య, ప్రవీణ్, కార్యకర్తలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల వార్త

## శ్రీరాజరాజేశ్వరి నిత్యాన్నదాన సత్రం నూతన గదుల నిర్మాణానికి రూ. లక్షల 50 వేలు విరాళం



భీమారం, ప్రభాతవార్త :

శ్రీ రాజ రాజేశ్వరి మున్నూరు కాపు (కాపు) నిత్యాన్నదాన సత్రం వేములవాడలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న గదుల కోసం భీమారం మండలానికి చెందిన డాక్టర్ చెక్కపెల్లి రాజశేఖర్-ప్రతిభ, చెక్కపెల్లి మురళి-సుజాత కుటుంబ సభ్యులు శనివారం రూ.1 లక్ష 50 వేల విరాళం అందజేసి తమ వంతు సహకారం అందించారు. ఈ సందర్భంగా సత్రం వ్యవస్థాపకులు డా. కొండా దేవయ్య పటేల్ విరాళదాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ, వారి కుటుంబ సభ్యులపై రాజన్న స్వామి ఆశీస్సులు సదా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దీటి అంజయ్య పటేల్, తిరుపతి కర్రు, రమేష్ పటేల్, వంగల చందు, ఎర్రం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు గోవిందారం విద్యార్థి ఎంపిక



భీమారం, ప్రభాతవార్త :

చత్తీస్‌గఢ్ రాష్ట్రం బిలాస్పూర్‌లో ఫిబ్రవరి 4న జరగనున్న జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరపున జడ్పిహెచ్ఎస్ గోవిందారం పాఠశాల పదవ తరగతి విద్యార్థి పిట్టల నవదీప్ ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. చిన్న వయస్సులోనే క్రీడలపై చూపిన ఆసక్తి, కఠిన సాధనతో నవదీప్ ఈ స్థాయికి చేరడం ప్రశంసనీయం. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉమారాణి దేవయ్య గారు నవదీప్‌ను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పంచాయతీ తరపున రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. జాతీయ పోటీల్లో రాణించి రాష్ట్రానికి, గ్రామానికి మంచి పేరు తేవాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

## సీఎం కప్ భీమారం మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



భీమారం, ప్రభాతవార్త:

సీఎం కప్ రెండో ఎడిషన్‌లో భాగంగా భీమారం మండల స్థాయి క్రీడా పోటీలను స్థానిక సర్పంచ్ చెక్కపల్లి స్వాతి సంజీవ్ శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నీరజ, ఎంఈఓ మధుసూదన్ రెడ్డి, ఒడ్యాడు సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ మాట్లాడుతూ క్రీడలు దేహదారుఢ్యాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక ఎదుగుదలకు కూడా దోహదపడతాయన్నారు. క్రీడల్లో రాణిస్తే క్రీడా కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే అవకాశాలు ఉన్నాయని, గ్రామీణ ప్రాంతాల యువ క్రీడాకారులు తమలోని ప్రతిభను వెలికితీయడానికి ఇటువంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జవ్వాది అశోక్, వ్యాయామ ఉపాధ్యాయులు పెసర తిరుమలేశ్, కండ్లపల్లి కిషోర్, ముత్యాల ప్రశాంత్, సాయితో పాటు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## గణితం, భౌతిక శాస్త్ర స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, బాలుర పాఠశాలలో కోరుట్ల, కథలాపూర్ మండలాల ఉన్నత పాఠశాల గణితం, ఫిజిక్స్ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్. కృష్ణ మోహన్ రావు, జోస్నాలు మాట్లాడుతూ గణిత, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు తప్పనిసరిగా విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కనీస సామర్థ్యాలు సాధించే విధంగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని, పదవ తరగతి విద్యార్థులు 100 శాతం సాధించేందుకు ప్రణాళికల రచన, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కంప్యూటర్ లిటరసి పై అవగాహన కలిగి ఉండే విధంగా ఉపాధ్యాయులు శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేకమైన చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ లక్ష్మీకాంతం, సంతోష్, కె.రాజ్ కుమార్ , సి.ఆర్.పి లు పి.గంగాధర్, జ్యోతిలు, సత్యనారాయణలు పాల్గొన్నారు.

## గ్రామఖ్య మహిళా సంఘ భవనానికి భూమిపూజ



కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

మండలంలోని నాగులపేట గ్రామంలో గ్రామఖ్య మహిళా సంఘ భవనానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ సహకారంతో ఉపాధి హామీ నిధులు రూ.10 లక్షల విడుదల అయ్యాయి. ఇట్టి నిధులతో గ్రామ సర్పంచ్ కేతిరెడ్డి గంగజల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం శనివారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం, సీసీ, వివో సభ్యులు, ఉప సర్పంచ్ జక్కుల మల్లేశం, వార్డు సభ్యులు, నాయకులు, నారాయణ రెడ్డి, నర్సారెడ్డి, గంగారెడ్డి, లక్ష్మణ్, అశోక్, రాజేష్, నాగరాజు , సాయిరాం, గణేష్, సుధాకర్, నాగరాజు, జీవన్, శేఖర్, జగన్, నితిన్, ఉదయ్, కిషోర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురైన వ్యక్తికి పరామర్శ



కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల మండలంలోని కిషనరావు పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు ఏనుగు రాకేష్ రెడ్డి ఇటీవలే స్వల్ప అస్వస్థ కు గురై విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ సందర్భంగా ఆయనను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ్ రావు పరామర్శించి, హాస్పిటల్ జరిగిన వైద్యం గురించి అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిచారు. ఆయన వెంట కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ సురేష్ గౌడ్, ధర్మారం సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి, పల్లపు అశోక్, గుర్రాల ప్రవీణ్, మహేష్ తదితరులున్నారు.

## పౌర హక్కుల దినోత్సవం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని నాగులపేట గ్రామంలో గ్రామ పంచాయతీ లో సర్పంచ్ కేతిరెడ్డి గంగజల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సభలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యక్తి గౌరవంగా జీవించడానికి అవసరమైన హక్కులు, కులం, మతం, లింగం, భాష, వర్గభేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించడమే భారత రాజ్యాంగ లక్ష్యమన్నారు. ప్రతి పౌరుడు తన హక్కులను తెలుసుకోవడంతో పాటు, వాటిని బాధ్యతతో వినియోగించుకోవడం, ఇతరుల హక్కులను గౌరవించడం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జక్కుల మల్లేశం, ఆర్ఐ శ్రీనివాస్, జీపిఓ రత్నాకర్, నాయకులు చిట్టిరెడ్డి నారాయణ రెడ్డి, సింగిరెడ్డి నర్సారెడ్డి, బోదుకం సుధాకర్, కొండ నాగరాజు, పడాల ప్రసాద్, సాయిరాం, లక్ష్మణ్, రాజేష్, అశోక్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జాతీయ స్థాయి ఖో ఖో పోటీలకు గిరిజన బిడ్డ ఎంపిక

### -హర్షం వ్యక్తం చేసిన అసోసియేషన్, కళాశాల బృందం..



**కాటారం, జనవరి 31, ప్రభాతవార్త** తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ కీర్తి కిరీటంలో మరో మైలురాయి చేరింది. జిల్లాకు చెందిన ట్రైబల్ వెల్ఫేర్ క్రీడాకారుడు ఆర్.అరవింద్ జాతీయ స్థాయి సబ్ జూనియర్ ఖో ఖో పోటీలకు ఎంపికై తన సత్తా చాటారు.

### -రాష్ట్ర స్థాయిలో అద్భుత ప్రదర్శన..

గత ఏడాది నవంబర్ 18 నుండి 20 వరకు నారాయణపేట జిల్లాలో తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ (బాయ్స్, గర్ల్స్) ఖో ఖో ఛాంపియన్‌షిప్-2026 పోటీలలో అరవింద్ జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహించారు. ఈ పోటీల్లో అత్యంత వేగంతో, వ్యూహాత్మక ప్రతిభతో ఆకట్టుకున్న అరవింద్, సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించి తెలంగాణ రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించారు.

### -హర్యానాలో జాతీయ పోటీలు..

తెలంగాణ జట్టు తరపున ఎంపికైన అరవింద్ శనివారం నుండి ఫిబ్రవరి 4 వరకు హర్యానా రాష్ట్రంలో జరగనున్న జాతీయ స్థాయి సబ్ జూనియర్ ఖో ఖో ఛాంపియన్‌షిప్‌లో పాల్గొననున్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వచ్చే జట్లతో అరవింద్ తలపడనున్నారు.



### -హర్షం వ్యక్తం చేసిన అసోసియేషన్, కళాశాల బృందం..

అరవింద్ జాతీయ స్థాయికి ఎంపికవ్వడం పట్ల జిల్లా ఖో ఖో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు టి.లక్ష్మణ్, వేల్పుల కుమార్ హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత గిరిజన విద్యార్థులు జాతీయ స్థాయికి ఎదగడం గర్వకారణమని వారు పేర్కొన్నారు. అరవింద్ సాధించిన ఈ విజయానికి కృషి చేసిన కళాశాల ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ బలరాం, పీడీ కూడిమేత మహేందర్, పీఈటీ మంతెన శ్రీనివాస్, కోచ్ వెంకటేష్, డిప్యూటీ వార్డెన్ రాజబాబు మరియు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందనలు తెలిపి, జాతీయ పోటీల్లో పతకం సాధించాలని ఆకాంక్షి ంచారు.

# డంపింగ్ యార్డ్ దారిలో అడ్డంకుల తొలగింపు..

### -సర్పంచ్ ఆదేశాలతో ముమ్మరంగా రోడ్డు శుభ్రం పనులు
### -జేసిబి సహాయంతో పిచ్చి చెట్లను తొలగించిన పంచాయతీ సిబ్బంది



**కాటారం, జనవరి 31, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామపంచాయతీ పరిధిలోని డంపింగ్ యార్డ్ వద్ద నెలకొన్న సమస్యలను గ్రామ యంత్రాంగం పరిష్కరించింది. డంపింగ్ యార్డ్ సమీపంలో కంక చెట్లు, పిచ్చి మొక్కలు దట్టంగా పెరగడంతో చెత్తను తరలించే ట్రాక్టర్లు లోపలికి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ విషయాన్ని గమనించిన గ్రామ సర్పంచ్ పంతకాని సడవలి, తక్షణమే స్పందించి రోడ్డును శుభ్రం చేయాలని ఆదేశించారు.సర్పంచ్ ఆదేశాల మేరకు శనివారం 10వ వార్డు మెంబర్ మానేం రాజబాబు పర్యవేక్షణలో గ్రామపంచాయతీ సిబ్బంది, జెసిబి సహాయంతో పిచ్చి చెట్లను తొలగించి, మట్టి రోడ్డును ట్రాక్టర్ల రాకపోకలకు అనుకూలంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా 10వ వార్డు మెంబర్ మానేం రాజబాబు మాట్లాడుతూ..డంపింగ్ యార్డుకు వెళ్లే దారిలో అడ్డంకులు ఉండటం వల్ల పారిశుద్ధ్య పనులకు ఆటంకం కలుగుతోందని, అందుకే ఈ క్లీనింగ్ పనులు చేపట్టినట్లు తెలిపారు. దారిని శుభ్రం చేయడంతో ఇకపై చెత్త తరలింపు ప్రక్రియ వేగవంతం కానుంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గౌరోజు పెద్ద రామన్న, దుర్గం మల్లయ్య, మాచర్ల రాజనారాయణ, గోనె వెంకటస్వామి, పొన్నం మహేష్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగుంటపల్లిలో ముమ్మరంగా పిచ్చి మొక్కల తొలగింపు..

### రహదారికి ఇరువైపులా శుభ్రం చేయించిన సర్పంచ్ పంతకాని సడవలి
### -ప్రయాణీకుల భద్రతే లక్ష్యంగా రోడ్డు క్లీనింగ్ పనులు

**కాటారం, జనవరి 31, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో శనివారం పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పంతకాని సడవలి ఆదేశాల మేరకు గ్రామంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా దట్టంగా పెరిగిన తుమ్మ చెట్లు, పిచ్చి మొక్కలను జెసిబి యంత్రం సహాయంతో తొలగించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..రోడ్డు పక్కన పిచ్చి మొక్కలు, తుమ్మ చెట్లు అడవిలా పెరిగిపోవడం వల్ల వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఇబ్బందులు పడుతున్నారని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రజల సౌకర్యం కోసం, గ్రామ పరిసరాల పరిశుభ్రత కోసం



నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. రహదారిని శుభ్రం చేయించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంట పదవ వార్డ్ మెంబర్ మానేం రాజబాబు, స్థానికులు ములకల అంకయ్య, మామిడి దేవేందర్, మనోహర్, సంతోష్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లుల ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలి

**కాజిపేట్ జనవరి31(ప్రభాత వార్త)**

కాజీపేట మండలం 44 డివిజన్ అమ్మవారిపేట సమ్మక్క సారలమ్మ జాతరలో పాల్గొనీ పర్యవేక్షి ంచి సమ్మక్క సారలమ్మ దర్శనం చేసుకున్న వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంతి ఐపిఎస్, కే.ఆర్ నాగరాజు, అనంతరం మాట్లాడుతూ సమ్మక్క సారక్క తల్లుల ఆశీస్సులతో వర్ధన్నపేట నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మరింత అభివృద్ధి చెంది ప్రజలు సుభిక్షంగా జీవించాలని ఆశించారు. ఈ దర్శన కార్యక్రమంలో నీమ్మని.శేఖర్ రావు, 44 డివిజన్ అధ్యక్షులు కాంటెస్ట్ కార్పొరేటర్, రాజారపూ. స్వామి, జాతర కమిటీ చైర్మన్, కోడూరు. బిక్షపతి, కమిటీ కోశాధికారి, బైరి.నాగరాజు, సహాయక కోశాధికారి, బైరి.హరినాథ్,ధర్మకర్త, కాజీపేట మండలం అధ్యక్షులు, సారంపల్లి. శ్రీనివాసరెడ్డి.వరంగల్ జిల్లా జనరల్,సెక్రెటరీ.నక్క.కొమురెల్లి యాదవ్, 43 డివిజన్ అధ్యక్షులు, చింత.ప్రకాష్, బట్టుపల్లి గ్రామ అధ్యక్షులు, జక్కుల.సదానందం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, నాగపురి.యుగేందర్, చీమల.రాజకుమార్,ధర్మకర్త, నాగపురి రాజన్న,ధర్మకర్త, సంపత్.ధర్మకర్త.కడిపికొండ ఇందిరమ్మ కాలనీ గ్రామ పార్టీ అధ్యక్షులు,సిలువేరు.కరుణాకార్,14 వ డివిజాన్ అధ్యక్షులు, రియాజ్.మహిళ ధర్మకర్తలు, జన్ను.రమ్య,మైదా.శ్రీవిద్య, నాగపురి.బిక్షపతి, మైదం.ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# మెట్‌పల్లి వార్త

## కాశీబాగ్ ఆలయంలో అన్నధానం

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**



మెట్ పల్లి పట్టణంలోని కాశీ బాగ్ హనుమాన్ ఆలయంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మల శంకర్ ఆధ్వర్యంలో శనివారం హనుమాన్ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆలయంలో హనుమంతునికి ప్రత్యేక పూజలు తన కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులతో పాటు హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## తరలింపు ప్రయత్నంఅడ్డుకున్న రైతు

**ధర్మసాగర్ జనవరి 31( ప్రభాతవార్త**

)హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో దేవాదుల మూడో ఫేస్ పైప్‌లైన్‌పై శనివారం అక్రమంగా మట్టి తరలించేందుకు ప్రయత్నం జరిగింది. పైప్‌లైన్‌పై మట్టి తీస్తుండటాన్ని గమనించిన ఓ రైతు వెంటనే అడ్డుకుని సంబంధిత శాఖ అధికారులకు సమాచారం అందించారు. అయితే అక్కడికి వచ్చిన దేవాదుల పైప్‌లైన్ ఉద్యోగి నిరక్ష్యంగా వ్యవహరిస్తూ రైతు మాటలను పట్టించుకోకపోవడం స్థానికుల్లో ఆగ్రహానికి కారణమైంది. పైప్‌లైన్‌పై మట్టి తవ్వకాలు చేయడం వల్ల ఐదు రోజుల క్రితమే అక్కడ లీకేజీ ఏర్పడిన విషయం తెలిసినా, అధికారులు సరైన చర్యలు తీసుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇలా నిరక్ష్యంగా వ్యవహరించడం వల్ల భవిష్య త్తులో పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశముందని వెంటనే పైప్‌లైన్ ప్రాంతంలో మట్టి తరలింపును నిలిపివేసి శాశ్వత రక్షణ చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## కుటుంబ సమేతంగా మేడారం శ్రీ సమ్మక్కసారలమ్మ అమ్మవార్లను,దర్శించుకు తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్,చైర్మెన్,జంగా. రాఘవరెడ్డి.



**కాజిపేట్ జనవరి31(ప్రభాత వార్త)**

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరలలో ఒకటి, దీనిని గిరిజన సాంస్కృతిక,వారసత్వంగా భావిస్తారు. మేడారం సమ్మక్కసారలమ్మల జాతరలో వెదురు కర్రలేదైవాలుగా.గద్దెలే,గర్భగుడులుగా కొలిసే దేవతలను మేడారం సమ్మక్కసారలమ్మల జాతరలో తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మెన్,జంగా.రాఘవరెడ్డి.కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనం చేసుకొని నిలువెత్తు బంగారం సమర్పించిఅశేష భక్త జనవాహిని నడుమ, ఆ తల్లుల గద్దెల వద్ద మొక్కులు చెల్లించి, రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని మనసారా వేడుకున్నారు. ఆదివాసీసంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన మేడారం జాతర విశిష్టతను జంగా.రాఘవ రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కుంభమేళా, భక్తికి ప్రతీక అయిన మేడారం సమ్మక్కసారలమ్మల ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## వరిలో సమగ్ర సస్య రక్షణ పై రైతులతో చర్చ

**తంగళ్ళపల్లిప్రభాతవార్త..**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల దత్తత గ్రామమైన తంగళ్ళపల్లి మండలం రాళ్లపేట గ్రామ రైతులకు శనివారంవ్యవసాయ కళాశాల సహాయ ఆచార్యులు డా సంపత్ కుమార్,డా వెంకట్రామ్,యశస్విని రైతులకు వరిలో సమగ్ర సస్య రక్షణ అనే అంశంపై చర్చ నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు తమ పొలాలలో పాటిస్తున్న సస్య రక్షణ చర్యలు,ఎదుర్కొంటున్న పంట సమస్యలు,వాటిని నివారించడానికి ఎటువంటి చర్యలు తీసుకోవాలి అని శాస్త్రవేత్తలతో చర్చించారు.అనంతరం రాళ్లపేటలోని పాలు వరి పొలాలను సందర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వరిలో అగ్గి తెగులు ఆశించే అవకాశం ఉంటుందని దాని నివారణకు తొలిదశలో ఐసోప్రోథయోలేన్ 1.5 మి. లీ లేదా ట్రైసైక్లోజోల్ +మ్యాంకోజబ్ 2.5 గ్రా. లేదా కాసుగామైసిన్



2.5 మీ. లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి అని రైతులకు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పరుశరాములు,రైతులు నాగరాజు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనల పై అవగాహన కలిగి ఉండాలి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

రోడ్డు నిబంధనలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ఏ ఎస్పీ చంద్రయ్య అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు కార్యక్రమం జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య హాజరై ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు బతుకమ్మ ఘాటు నుండి గాంధీ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా పాత బస్టాండ్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ రోడ్డు నిబంధనలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. హెల్మెట్ లేనిది ద్విచక్ర వాహనాలను నడపరాదని అన్నారు . వాహనాల సరైన పత్రాలను ఉంచుకోవాలని సూచించారు. వాహనానికి



ఇన్సూరెన్స్ ఉంచుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. అనంతరం ట్రాఫిక్ నిబంధన ప్రతిజ్ఞను చేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి నాగేంద్ర చారి, పట్టణ సిఐ కృష్ణ, ఎంవిఐ రజిని, ఏ ఎంవిఐ పృధ్విరాజ్, రవాణా శాఖ సిబ్బంది, ప్రవేట్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గద్దర్ జయంతి వేడుకలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

ప్రజా యుద్ధనౌక గద్దర్ 78వ జయంతి వేడుకలు శనివారము గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో జై భీమ్ చౌరస్తా లో గద్దర్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చివరి క్షణం వరకు ఎన్నో పాటలు పాడి ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాలల ఐక్యవేదిక జాతీయ కార్యదర్శి బిట్ల శివ శ్రీనివాస్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి దోసల ప్రేమ్ కుమార్, జిల్లా నాయకులు



మద్దెల రాజనర్స్, ఏడబోయిన ప్రభాకర్, తుమ్మల సాయికుమార్, గంగి స్వామి, నాందేడ్ అనిల్ కుమార్, బంటు ప్రసాద్, తోడేటి చంద్రయ్య, బరిగెల అనూజ్, టేకుమల్ల పర్ష రాములు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురుతుంది

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: సిరిసిల్ల మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి తెలిపారు . శనివారం పార్టీ కార్యాలయం నిర్వహించిన సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో సిరిసిల్ల పట్టణ ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వం పెట్టి పోయిన బకాయిలను చెల్లించడంతో పాటు 365 రోజులు వారికి పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు.సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే మున్సిపల్ ఎన్నికల్లో నైతికంగా విజయం సాధించిందని కేకే అన్నారు.కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల అభ్యర్థుల ఎంపిక కోసం రెండు రోజులు సిరిసిల్లలో మకాం వేయడమే అందుకు నిదర్శనమని అన్నారు. బతుకమ్మ చీరాల పెండింగ్ బకాయిలను విడుదల చేయాలంటే పార్టీకి ఓటు వేస్తేనే విడుదల



చేస్తానని కేటీఆర్ ల బ్లాక్ మెయిల్ రాజకీయాలు కాంగ్రెస్ పార్టీ చేయదన్నారు . ప్రజా పాలన ప్రభుత్వానికి మద్దతుగా గ్రామ పంచాయతీ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పట్టం కట్టారన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ఆదరణ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందన్నారు . ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ఆకునూరి బాలరాజు, ఆడపు చంద్రకళ, శ్రీకాంత్, జలగం ప్రవీణ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పేద బిడ్డలు ఉన్నత చదువులు చదవాలి

**ఐనవోలుసుబేదారి**

ఉన్నత చదువులు చదివి..ఉన్నంతంగా ఎదగడమే లక్ష్యంగా మాస్ సంస్థ పని చే స్తుందని ఉమ్మడి వరంగల్ జిల్లా మాస్ ఇంచార్జ్ డాక్టర్ సినపెల్లి విజయ్ కుమార్ అ న్నారు.మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి రాడపాక భారత్ తండ్రి లేని నిరుపేద విద్యార్థి (దిజుళి కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ హైదరాబాద్ లో టు ఇయర్ చదువుతున్నాడు. చదువులో ఎంతో ప్రతిభ ఉ న్నా ఆర్థికంగా వెనకబడి ఉన్న కుటుంబం తల్లి కూలి చేసి చది విస్తున్న వీరి కుటుంబం నేపథ్యం తెలుసుకున్న "మహా ఆది సేవ సంస్థ సభ్యులు డాఖిజన్ను నరేందర్ సంస్థ దృష్టికి తీసుక వెళ్లగా శనివారం సంస్థ నుండి విద్యార్థికి కళాశాల ఫీజు పుస్తకాలు,హాస్టల్ వసతి 6 నెలలకు గాను సంస్థ నుండి రూ. 30, 400 ల ఆర్థిక సహాయం అంద జేశారు.ఈ సందర్బంగా సంస్థ ప్రతినిధులు డా ఖివిజయ్ కు మార్ మాటఇబ్బందిమార్, మునిగాల వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బూర్జువా పార్టీలతో పొత్తు కమ్యూనిస్టుల ఐక్యతకు విఘాతం

**జనవరి 31, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ఓట్లు సీట్ల కోసం బూర్జువా పాలక పార్టీలతో పొత్తులు పెట్టుకోవడం కమ్యూనిస్టుల ఐక్యతకు విఘాతం కల్గిస్తున్నదని ఎంసిపిఐ(యు) పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి అన్నారు. వామపక్ష సామాజిక ఐక్యతతోనే దేశంలో దోపిడి రహిత పాలనను అందించగలుగుతామని అందుకోసం పార్టీ యావత్తు కృషి చేయాలని పిలుపునిచ్చారు. శనివారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) హన్మకొవిష్కరణ ఏకశిల పార్కు వద్ద ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వల్లెపు ఉపేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... దేశంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలపై భారాలు వేయడంలో ప్రజావ్యతిరేక విధానాలు అవలంబించడంలో పోటీపడుతూ రాజకీయ లబ్ధి కోసం ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటనిత్యావసర వస్తువుల ధరలు నిరుద్యోగం ఆకలి చావులు ఆత్మహత్యలని అన్నారు

# సిరిసిల్ల వార్త



## కాలువ పనులు పరిశీలన



**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**

రంగనాయక సాగర్ నుండి వచ్చే కాలువ పనులను జిల్లెల్ల గ్రామ సర్పంచ్ దుబ్బాక రజిత రమేష్ రైతులు,గ్రామస్తులతో పరిశీలన చేశారు.వేసవికాలం సమీపిస్తున్న దృష్ట్యా పంటపొలాలకు నీళ్లు అవసరమున్న నేపథ్యంలో కాలువ నీళ్ల కోసం అధికారులతో మాట్లాడారు.తొందరలోనే నీళ్లు రప్పించడానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో చిన్నలింగాపూర్ గ్రామ సర్పంచ్ శ్యాగ విజయ దేవేందర్,ఉపసర్పంచ్ కర్ణాకర్,రైతులు తదితరులు పాల్గొన్నారు..

## నూతన సర్పంచ్ కు సన్మానం



**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**

తంగళ్ళపల్లి మండలం రాళ్లపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ గా రెండో సారి ఎన్నికైన బాలసాని పరుశురాములును జిల్లెళ్ళ వ్యవసాయ కళాశాల బృందం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల బృందానికి సర్పంచ్ పరశురాములు కృతజ్ఞతలు తెలిపారు.

## నిబంధనలకు లోబడే టిప్పర్లు లోడు.



**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**

.నిబంధనలకు లోబడి,రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ టిప్పర్లలో డస్ట్,కంకర తరలిస్తున్నామని శాంభవి క్రషర్ నిర్వాహకులు తెలిపారు.అన్ని అనుమతులతోనే వాహనాలు రోడ్లమీద తిరుగుతున్నాయని,ఓవర్ లోడ్ అంటూ సోషల్ మీడియాలో వ్యాప్తి చెందిన వార్త అవాస్తవమని పాత ఫోటోలు పెట్టి వార్తలు ప్రచురించారని వారు తెలిపారు.నిబంధనల ప్రకారం బండిలో లోడు చేసి దాని పై కవర్ కప్పి రోడ్లపై వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని ప్రజలు, అధికారులు గమనించాలని క్రషర్ నిర్వాహకులు కోరారు..

# ప్రమాదాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత

- ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం
- అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి
- రోడ్డు భద్రత అవగాహనపై హెల్మెట్ అవగాహన
- బైక్ ర్యాలీ ప్రారంభించిన అదనపు ఎస్పీ







జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, వాహనాల వేగాన్ని నియంత్రించినప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించడం సాధ్యమని జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం రోజున జగిత్యాల పట్టణంలోని ఆర్‌డీఓ చౌరస్తాలో, పోలీస్ శాఖ ,లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ వినియోగంపై అవగాహన బైక్ ర్యాలీని అదనపు ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో ప్రాణ నష్టాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో రాష్ట్ర డీజీపీ, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్- ఏ క్యాంపెయిన్ ఫర్ సేఫర్ రోడ్స్ ఇన్ తెలంగాణ"అనే ప్రత్యేక రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రజలు రోడ్డు ప్రయాణం సమయంలో సురక్షితంగా తమ గమ్యాన్ని చేరుకోవడం, డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసుకోవడమని పేర్కొన్నారు. వాహనాలను తక్కువ వేగంతో నడపడం, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించడమే రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రధాన మార్గమని సూచించారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం ద్విచక్ర వాహనదారులే ప్రాణాలు కోల్పోతున్నారని, దీనికి ప్రధాన కారణం హెల్మెట్ ధరించకపోవడమేనని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం పెరిగి ప్రమాదాలు కొంత మేరకైనా తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటించి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 100 హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ఆర్డీఓ కూడలి నుండి కొత్త బస్టాండ్ వరకు హెల్మెట్ ర్యాలీ నిర్వహించి, ప్రజల్లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, డిటిఓ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేశం, ఎం వి ఐ వెంకన్న, ఏఎంవిఐ అభిలాష్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో సిపిఎల్ క్రికెట్ జోరు..

### విద్యార్థుల్లో క్రీడా ఉత్సాహానికి ఊతం

కొడిమ్యాల, ప్రభాతవార్త:





జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్, అధ్యాపకుల ఆధ్వర్యంలో కాలేజ్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్‌లు స్థానిక జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ మైదానంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కే. వేణు మాట్లాడుతూ కళాశాలలో స్పోర్ట్స్ డే నిర్వహణలో భాగంగా విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంచేందుకు దిశిలి క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కళాశాల విద్యార్థులను ఐదు గ్రూపులుగా విభజించి వాటి మధ్య పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో కళాశాలకు మంచి గుర్తింపు తెచ్చిన ప్రిన్సిపాల్ కే. వేణు, స్పోర్ట్స్ ఇంచార్జ్ లెక్చరర్ బి. భాస్కర్, సీనియర్ అధ్యాపకులు జయపాల్ రెడ్డిలను అభినందించారు. ఇలాంటి క్రీడా పోటీలు విద్యార్థులకు ప్రోత్సాహం కల్పించి శారీరక దృఢత్వం పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తిరుపతి, నర్సయ్య, శ్యాం కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

-అందరూ కలిసికట్టుకో పని చేయాలి

-టిపిసిసి ఉపాధ్యక్షులు బలుమూరు వెంకట్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని టిపిసిసి ఉపాధ్యక్షులు బలుమూరు వెంకట్ పేర్కొన్నారుజగిత్యాల మోతే రోడ్డు పార్టీ కార్యాలయం లో జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులు, ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని జగిత్యాల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేయాలని దిశానిర్దేశం చేసిన తెలంగాణ రాష్ట్ర పి సీ సి ఉపాధ్యక్షులు, ఎమ్మెల్సీ రమణతోపాటు బలుమూరి వెంకట్ జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఉన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగి ఉండాలని ఎవరైనా పార్టీ నియమ నిబంధన ఉల్లంఘిస్తే పార్టీ చర్య తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అడువల జ్యోతి లక్ష్మణ్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గట్టు సతీష్ మాజీ లైబ్రరీ ఛైర్మెన్ డా. చంద్ర శేఖర్ గౌడ్ మాజీ ఏ ఎం సి ఛైర్మెన్ కొలుగురి దామోదర్ రావు, సీనియర్ నాయకులు సమీండ్ల శ్రీనివాస్, బాలే శంకర్, క్యాదసు నాగయ్యా, చెట్పల్లి సుధాకర్, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, పట్టణ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## పొలాసలో పౌర్ణమి వైభవం లలితామాత ఆలయంలో లక్ష్మీ సరస్వతీ హోవనం

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామంలో వెలసిన ప్రసిద్ధ 108 శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో మాఘ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని 2026 ఫిబ్రవరి 1 ఆదివారం రోజున శ్రీ లలితా మూలమంత్ర సహిత లక్ష్మి సరస్వతీ హోవన యజ్ఞ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. లోక కళ్యాణార్థం లలితామాత జయంతిని పురస్కరించుకుని ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరగనున్నాయి. ఉదయం ఎనిమిది గంటలకు లలితా సహస్రనామ పారాయణంతో కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. ఉదయం తొమ్మిది గంటలకు వాస్తు శాస్త్ర పండితులు వేణుగోపాలాచార్య కౌశిక మంగళశాసనాలతో బ్రహ్మశ్రీ తీగుళ్ల విష్ణుశర్మ పర్యవేక్షణలో శాస్త్రోక్తంగా లక్ష్మి సరస్వతీ హోవన యజ్ఞం నిర్వహించి, భక్తుల సమక్షంలో ఉదయం పది గంటలకు సామూహిక కుంకుమార్చన సాయంత్రం ఆలయంలో విశేష దీపాలంకరణ నక్షత్ర హారతి రాత్రి పారాయణ కార్యక్రమాలు జరగనున్నాయి మాఘ పౌర్ణమి పర్వదినాన అమ్మవారిని దర్శించుకోవడం, యజ్ఞంలో పాల్గొనడం వల్ల సకల శుభాలు కలుగుతాయని వేద పండితులు పేర్కొంటున్నారు. ఈ ఆధ్యాత్మిక క్రతువులో భక్తులు, మాతలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య కోరారు.

## గద్దర్ ఆశయాల సాధనకు టిఆర్పి పార్టీ పనిచేస్తుంది

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



గద్దర్ ఆశయాల సాధనకు టిఆర్పి పార్టీ పనిచేస్తుందనీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు సాయిని పాపన్న అన్నారు. శనివారం పట్టణం ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూతెలంగాణ ఉద్యమంలో గద్దర్ కు ప్రత్యేకమైన స్థానం ఉందినీ తన రచనల ద్వారా పాటల ద్వారా ఉద్యమ స్ఫూర్తిని ఈ ప్రాంత వాసులలో కలిగించారన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అణగారిన వర్గాల కోసం రైతు కూలీల కోసం అలాంటి మహనీయునికి రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా చరిత్ర పుటాలలో గుర్తింపు ఉందన్నారు. గద్దర్ బిసి ఎస్సి ఎస్టి మైనార్టీల కు అధికారం రావాలని కోరుకున్నారనీ ఆయన ఆశయాల సాధన కోసం తీన్మార్ మల్లన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీని స్థాపించారు. అని అన్నారు.. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షుడు కోలగాని శ్రీనివాస్, రాచర్ల వెంకటేష్, ఎదురుగట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో మున్సిపల్ ఎన్నికల సంబంధించి మూడు రోజులలో కౌన్సిలర్ కు పోటీ చేసే అభ్యర్థులు వేసిన నామినేషన్లు 1371 దాఖలు అయినాయి. జగిత్యాల జిల్లాలో 5 మున్సిపాలిటీల ఎన్నికలకు సంబంధించి చివరి రోజైన మూడవ రోజు జనవరి 30వ తేది వరకు 1371 నామినేషన్‌లు వచ్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. మున్సిపాలిటీల వారిగాధర్మపురి :113 జగిత్యాల : 530కోరుట్ల : 337మెట్ పెల్లి : 291రాయికల్ : 100, మొత్తం 1 371 నామినేషన్లు దాక లేనట్లు ఆయన పేర్కొన్నారు

# ట్రాఫిక్ రూల్స్ పాటించడం మనందరి గురుతరమైన బాధ్యత..





**⬟జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం ముగింపు సమావేశానికి ముఖ్యఅతిధిగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై మాట్లాడుతూట్రాఫిక్ నిబంధనలు పాటించడం మనందరి గురుతరమైన బాధ్యత అని భారం అనుకోవద్దని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. వాహనదారులతో పాటు ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రయాణం సాగించాలని సూచించారు. సురక్షితమైన ప్రయాణం ద్వారా మన కుటుంబంతోపాటు ఇతరుల కుటుంబాలకు నష్టం కలగకుండా చూసుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. శనివారం తిమ్మాపూర్ లోని ఆర్టిఏ కార్యాలయంలోని జువ్వాడి చొక్కా రావు (సారధి) చిల్డ్రన్స్ అవేర్నెస్ పార్క్ ఆడిటోరియంలో జరిగిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం ముగింపు సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాహనదారుల అజాగ్రత్త నిరక్ష్యం వల్ల రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. ఎవరికివారు తమ బాధ్యతగా భావిస్తూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎక్కడా వాటిని బ్రేక్ చేయవద్దని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆయా పాఠశాలల విద్యార్థులు తల్లిదండ్రులు చుట్టుపక్కల వారికి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలని తెలిపారు. తిమ్మాపూర్ సారధి చిల్డ్రన్స్ అవేర్నెస్ పార్క్ లో ఇప్పటివరకు దాదాపు 22,000 మంది విద్యార్థులు ట్రాఫిక్ నియమ నిబంధనలు తెలుసుకున్నారని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలోని పాఠశాలల విద్యార్థులు తిమ్మాపూర్ చిల్డ్రన్స్ అవేర్నెస్ పార్క్ ను సందర్శించి రూల్స్ పై శిక్షణ పొందాలని సూచించారు. అడిషనల్ డిసిపి వెంకట రమణ ట్రాఫిక్ రూల్స్ పాటించడం వల్ల రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నియంత్రించవచ్చన్నారు. అతివేగము నిరక్ష్యం అజాగ్రత్త తో నడపడం వల్ల ప్రమాదాలు అధికంగా చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. పోలీస్ శాఖ ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజల భాగస్వా మ్యంతోనే పూర్తిగా రోడ్డు ప్రమాదాలు నియంత్రించవచ్చ న్నారు. ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా నెలరోజులపాటు జిల్లాలో ట్రాఫిక్ నియమ నిబంధనలపై వివిధ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించామని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని చెప్పారు. పోలీస్ శాఖ ఆర్ అండ్ బి శాఖ వైద్యశాఖ వివిధ శాఖలతో కలిసి ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. నెలలో ఒకరోజు ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన తరగతులు నిర్వహించాలని ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ సూచించారు. రోడ్ సేఫ్టీ ట్రాఫిక్ అవేర్నెస్ లో భాగంగా నిర్వహించిన క్విజ్ రంగోలి పోటీల్లో ప్రథమ చూపిన పలు పాఠశాలల విద్యార్థులకు మహిళలకు బహుమతులు ప్రశంసా పత్రాలు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ ఆర్ అండ్ ఈ ఈ నరసింహా చారి ఎంవీఐ రవికుమార్ తిమ్మాపూర్ సిఐ సదన్ కుమార్ ఏఎంవీఐ లు స్రవంతి, హరిత చిల్డ్రన్స్ అవేర్నెస్ పార్క్ ఇన్స్పక్టర్ హారిక తో పాటు పలువురు అధికారులు ఆర్టిఏ పోలీస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కవ్వంపల్లిపై మాజీ ఎమ్మెల్యే రసమయి ఫైర్

**-గ్రానైట్ క్వారీ కబ్జా, మంత్రి సంతకం ఫోర్జరీ**

**-200 కోట్లు కమిషన్స్ టార్గెట్**



**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శాసనసభ్యులు కవ్వం పల్లి సత్యనారాయణ వైఫల్యాలను,ఆయన అనుచరుడు షాడో ఎమ్మెల్యే ఆగడాలను ఎండగడుతూ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తీవ్ర విమర్శలు చేశారు.తిమ్మాపూర్ మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై, స్థానిక ఎమ్మెల్యే పై ఘాటుగా విమర్శలు చేశారు.మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ మానకొండూర్ కు ఇద్దరు ఎమ్మెల్యే లు ఉన్నారని ఒకరు గెలిచిన ఎమ్మెల్యే ఐతే ఇంకొకరు కమిషన్స్ కలెక్షన్స్ "షాడో ఎమ్మెల్యే" అని రసమయి ఎద్దేవా చేశారు.దళిత మంత్రి వివేక్ సంతకాన్ని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లోనే ఫోర్జరీ చేసి ఘరనా దోపిడికి తెర లేపారని తీవ్ర ఆరోపణలు చేశారు.హన్మాజీ పల్లె క్వారీని లాక్కొని, ఇప్పుడు మైలారం మల్లిఖార్జున స్వామి గుట్టపై కన్నేసి మిషన్స్ పెట్టి తవ్వేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు.200 కోట్లు టార్గెట్.షాడో ఎమ్మెల్యే ను అడ్డుపెట్టుకొని నియోజకవర్గం లో 200 కోట్లు అక్రమంగా సంపాదించాలని టార్గెట్ పెట్టారని మండిపడ్డారు. గ్రానైట్ క్వారీ పనులను వెంటనే నిలిపివేయాలని లేకుంటే బాధితుల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల రమేష్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు ఎలుక ఆంజనేయులు, పొన్నం అనిల్, పాశం అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ సన్మానం

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలంపాటు విశేష సేవలందించిన ఐదుగురు పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం శనివారం కమీషనరేట్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. కరీంనగర్ పోలీసు కమీషనరేటు కార్యాలయం ఏవో వై.వి. మునిరామయ్య, మహిళా పోలీసు స్టేషన్ నుండి ఎస్సై చల్ల రాజన్న, ట్రాఫిక్ పి.ఎస్. నుండి మహమ్మద్ ముస్తఫా, ఏ.ఆర్. పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఎస్సైలు ఖలీల్ , మహమ్మద్ బాషు పదవీ విరమణ పొందారు.కరీంనగర్ అడిషనల్ డీసీపీ పరిపాలన వెంకటరమణ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, పదవీ విరమణ పొందిన అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ, అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా, నిబద్ధతతో పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని, ఆ సహకారం వల్లే వారు సమర్థవంతంగా పనిచేయగలిగారని గుర్తు చేశారు. పదవీ విరమణ తర్వాత అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.అడిషనల్ డీసీపీ స్వయంగా పదవీ విరమణ పొందిన సిబ్బందికి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లు వెంకటరమణ , సిఎస్బి ఏసీపీ శ్రీనివాస్ , సిఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రిజర్వు ఇన్స్పెక్టర్ అడ్మిన్ రజినీకాంత్, కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడాల సురేందర్ , ఇతర అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# కరీంనగర్ వార్త

## వాగేశ్వరీలో ఎంసీఏ ఫ్రెషర్స్ పార్టీ హంగామా

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**





కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల లో మొదటి సంవత్సరం ఎం సీ ఏ చదువుతున్న నూతన విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు "ఏవాల్వ్ 2026 పేరుతో ప్రెషర్స్ పార్టీని ఘనంగా నిర్వహించినట్లు కళాశాల జనరల్ సెక్రటరీ డా. గంధ్ర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ఆయన మాట్లాడుతూ కళాశాలలో నూతన నంగా అడుగుపెట్టిన విద్యార్థులను ఆత్మీయంగా స్వాగతం పలకటం మంచి విద్యా సంప్రదాయం అని తెలిపారు.విద్యార్థులు సమయ పాలన పాటిస్తూ, స్పష్టమైన లక్ష్యాలతో ముందుకు సాగలాన్నారు.జూనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థులతో పరిచయ కార్యక్రమం,,అనంతరం విద్యార్థులు చేసిన సంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో అహుతులను ఆకర్శించాయి. కార్యక్రమం లో జాయింట్ డైరెక్ట్ డి. శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు వినోద్, ప్రకాష్ రెడ్డి,ప్రిన్సిపాల్ సి. హె చ్ శ్రీనివాస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా ముగిసిన సమ్మక్క సారలమ్మ జాతర

**⬟జనం వీడి వన ప్రవేశంలోకి వనదేవతలు**

**మానకొండూర్, ప్రభాతవార్త:**

తెలంగాణలో అత్యంత వైభవంగా రెండేళ్ల ఒక్కసారి కొనసాగే సమ్మక్క సారలమ్మ వనదేవతల జాతర శనివారం అట్టహాసంగా ముగిసింది. మండలంలోని కొండపలకల, లింగాపూర్, దేవంపల్లి, వేగురుపల్లినీ రుకుల గ్రామంలో నాలుగు రోజులపాటు అత్యంత వైభవంగా కొనసాగిన జాతర వన దేవతలు తిరిగి వనప్రవేశం చేయడంతో జాతర వైభవంగా ముగిసింది. సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను ఆయా గ్రామాల కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. జాతర వద్ద భక్తుల సౌకర్యం కోసం త్రాగునీరు, విద్యుత్ దీపాలు, ఎలాంటి అవాంఛనీయ సంఘంలో చోటు చేసుకోకుండా భారీ పోలీసు బందో బస్తు ఏర్పాటు చేపట్టారు. శనివారం చివరి రోజు కావడంతో భక్తులు వ న దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వనదేవతల దీవెనలు ప్రజలపై ఉండాలని వేడుకున్నారు. సమ్మక్క సారలమ్మ జాతర వద్ద కమిటీ నిర్వాహకుల ఏర్పాట్లను నిరక్ష్యంగా వ్యవహరించడంతో భక్తులు అసహన వ్యక్తం చేశారు. జాతరలో ఏర్పాటు చేసిన దుకాణాల వద్ద కూల్ డ్రింక్స్, తాగునీరు బాటిల్స్ , కొబ్బరికాయలు, మద్యం అధిక ధరలకు విక్రయించి భక్తులను దోచుకుంటున్నారని ఆరోపించారు . పర్యవేక్షణ చేయవలసిన సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపాన లేరని, అధికారుల నిరక్ష్యానికి , షాపు యజమానులు ఆగడాలకు అడ్డు లేకుండా పోయింది. వాహనాల రాకపోకలతో ట్రాఫిక్ సమస్యతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జాతర చివరి రోజు కావడంతో అధికారులు, ప్రజా ప్రతినిధులు వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.



## హుందాతనాన్ని మరిచిన ఎమ్మెల్యే

### -- వి. ప్రణవ్ బాబు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుందాగా ఉండాల్సిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వీధి రౌడీల అధికారులను దూషించడం, దౌర్జన్యాలకు దిగడం దారుణం అని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శనివారం ఆయన హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వ్యక్తిగత ఇమేజ్ కోసం, అత్యుత్సాహంతో తప్పు చేయడం ఆపై క్షమాపణ కోరడం కౌశిక్ రెడ్డికి అలవాటు గా మారిందని అన్నారు. శుక్రవారం కౌశిక్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా ఒక అబద్ధపు ప్రచారాన్ని విడుదల చేశారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనను ఇబ్బంది పెడుతున్నారని కట్టు కథలు అల్లుతున్నాడని ముఖ్యమంత్రి, మంత్రులపై, కాంగ్రెస్ పార్టీపై నిందలు వేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కోర్టు ఆదేశాలు అమలులో ఉండగా కావాలని కౌశిక్ రెడ్డి మీడియా హైప్ కోసం ర్యాలీగా బయలుదేరాడని, కౌశిక్ రెడ్డి ఓవర్ యాక్షన్ చేస్తే చట్టం తన పని తను చేసుకుంటుందని, దీంట్లో ఎవరికి మద్దతు పలకలేదని, అంతగా దర్శనానికి వెళ్ళాలి అనుకుంటే పక్కనే ఉన్న సారలమ్మ దర్శనం చేసుకోవాలి, లేదంటే సమ్మక్క - సారలమ్మ వచ్చిన తరవాత దర్శనం చేసుకోవాలి కానీ కోట్లాది మంది కొలిచే జాతరలో ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయడం ఏంటని, జాతరలో కూడా తన రాజకీయ దురుద్దేశాన్ని చూపెట్టాడని మండిపడ్డారు. ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తామంటే కుదరదని, ఇది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం అని కౌశిక్ రెడ్డి ఇది గుర్తు పెట్టుకోవాలని, గడిచిన రెండేళ్లలో కాంట్రవర్సీలు తప్ప హుజురాబాద్ నియోజకవర్గానికి చేసింది ఏం లేదని అన్నారు. బేషరతుగా మైనారిటీ సోదరులకు అంబేద్కర్ చౌరస్తాలో క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బాధ్యత గల పదవిలో ఉండి ప్రజలకు సేవ చేయాల్సింది పోయి ప్రైవేట్ వ్యక్తుల ఆధ్వర్యంలో నిర్వహించే జాతరలో తన పెత్తనం నడవకపోతే వీణవంక ను తగలబెడుతాం అంటూ కౌశిక్ రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటని, ఆయన వ్యవహారం తలవంతులుగా మారిందని అన్నారు. కౌశిక్ రెడ్డి చేస్తున్న చిల్లర పనుల పట్ల కేటీఆర్, హరీష్ రావు సమాధానం చెప్పాలని, ఇలాంటి ఎమ్మెల్యేను పక్కన పెట్టుకొని మీరు మీ నియోజకవర్గంలో కూడా ఇలాంటి రాజకీయ దూషణలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడే కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు. పోలీసులపై ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడడం కౌశిక్ రెడ్డికి తగదని అన్నారు. సిపి, ఏసిపి గా ఉన్న అధికారిని పట్టుకొని మత విద్వేషాలు రెచ్చగొట్టేలాగా వ్యాఖ్యలు చేయడం, విధులకు భంగం కలిగించడం సిగ్గుచేటని, ఉద్దేశ్య పూర్వకంగా వ్యాఖ్యలు చేసి తప్పించుకుంటున్నాడని, ఇలాంటివి కౌశిక్ రెడ్డికి కొత్తవి కావని గతంలో గవర్నర్, మహిళల పట్ల, అధికారుల పట్ల, కులం పేరుతో, మతం పేరుతో దూషించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని అన్నారు. కౌశిక్ రెడ్డిపై నమోదైన కేసుల తీరు చూస్తే ఒక్కటైన ప్రజా ఉద్యమం కోసం ప్రజల అవసరాల కోసం కొట్లాడలేదని, ఎంతసేపు తన స్వంత లాభం కోసం చూసుకుంటున్నాడని అన్నారు. రాబోయే ఎన్నికల్లో హుజురాబాద్, జమ్మికుంట చైర్మన్ పీఠాలు కాంగ్రెస్ గెలుస్తుందని అన్నారు. సమన్వయ కమిటీ నివేదికల ప్రకారం కాంగ్రెస్ పార్టీ బీ ఫాంలు రెండవ తేదిన అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల తిరుపతి, తోట రాజేంద్రప్రసాద్, యేముల పుష్పలత, ఆలేటి సుశీల, అలీం, ఎండి. అప్సర్, ఎర్ర రవీందర్, రమేష్, రాజు, కేఆర్ బిక్షపతి పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై పోలీసులకు ఫిర్యాదు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ముస్లిం అధికారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం ముస్లిం మైనారిటీ నాయకులు హుజురాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఒక అధికారి మతాన్ని ప్రస్తావించడం ఆయనకు సరికాదని అన్నారు. అమర్యాదగా వ్యవహరించి దూషించిన ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలని కోరారు.



మైనారిటీలకు ఆయన క్షమాపణ చెప్పాలని అన్నారు. ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు మైనారిటీలు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో మూడు నామినేషన్లు తిరస్కరణ....

### -- హుజురాబాద్ లో మరో మూడు నామినేషన్లు తిరస్కరణ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీకి జరుగుతున్న రెండవ సాధారణ ఎన్నికల్లో ఈనెల 30 వరకు అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లలో జమ్మికుంటలో మూడు నామినేషన్లు, హుజురాబాద్‌లో మరో మూడు నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మహ్మద్ ఆయాజ్, హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ ముసబ్ అహ్మద్ లు తెలిపారు. వీరు ఆదివారం ఆర్డిఓకు విజ్ఞప్తి చేసుకోవచ్చని ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు నామినేషన్లు తిరస్కరించాలా.... అంగీకరించాలా తెలుస్తుందని అన్నారు.

## అశోక్ మృతి పట్ల సంతాపం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ బిజెపి నాయకులు రాజూరి అశోక్ శనివారం మృతి చెందడం పట్ల పలువురు బిజెపి నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. అశోక్ మృతదేహం పై బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, తూర్పాటి రాజు, తిప్పబత్తిని రాజు, రావుల వేణు తదితరులు మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



## కన్నుల పండుగగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం

### -- తరలివచ్చిన భక్తజనం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ముక్కోటి దేవతలకు పుట్టినిల్లుగా బాసిల్లుతున్న కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో నిత్యం ఆలయాలలో అంగరంగా వైభవంగా బ్రహ్మోత్సవాలు, వార్షిక ఉత్సవాలు, కళ్యాణోత్సవాలు జరుగుతూనే ఉంటాయి. అందులో భాగంగానే కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ పద్మావతి, గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అష్టదశ బ్రహ్మోత్సవాలు గత నాలుగు రోజులుగా అంగరంగా వైభవంగా జరుగుతున్నాయి. శనివారం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ కమిటి పాలకవర్గం చైర్మన్ ముక్క జితేందర్ గుప్తా, ఆయన పాలకవర్గ సభ్యులు ఆకాశమంతా పందిళ్ళు వేసి భూ దేవి అంతా పెండ్లీపీటల పై స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం నమో వెంకటేశయ అన్న నామ స్మరణతో మార్మోగింది. సప్తవర్ణాల పుష్పాలతో, విద్యుత్ దీపాలతో స్వామివారి ఆలయ ప్రాంగణం వైభవంగా అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు డింగరి శ్రీ హరికృష్ణమాచార్యులు, వేణుగోపాలచార్యుల ఆధ్వర్యంలో ఆశేషంగా తరలివచ్చిన భక్త జనుల మధ్య వేద బ్రాహ్మణులు మంత్రోచ్ఛరణలు వల్లిస్తుండగా స్వామివారి కళ్యాణోత్సవం అంగరంగా వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు ముక్క శివ కుమార్, ముక్క నారాయణతో పాటు పుల్లూరి ప్రభాకర్ రావు, పుల్లూరి శ్రీనివాస్, రావికంటి రాజేంద్ర ప్రసాద్, శీలం శ్రీనివాస్, ఎదులాపూరం వెంకటేష్‌లతో పాటు సుమారు 1200 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు ఈనెల 2వ తేది వరకు నిర్వహించనున్నారు. రాత్రి 8 గంటల ప్రాంతంలో గరుడ వాహనం పై స్వామివారిని మాడవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.






## ఉప్పలపల్లిలో ఉచిత మెగా పశువైద్య శిబిరం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం ఉప్పలపల్లి గ్రామంలో పశు సంవర్ధక శాఖ, ఉప్పల్ పశువైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత మెగా పశువైద్య శిబిరం శనివారం నిర్వహించారు. ఈ శిబిరంలో పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స, చూడి పరీక్ష, ఎదకు రాని పశువులకు చికిత్స, దూడలకు నట్టల నివారణ



మందుల పంపిణి, బాహ్య పరన్నజీవుల నివారణకు పిచికారీ మందు, పాల దిగుబడి పెంచే మందుల పంపిణి, కోళ్ల మందులు, ఇతర సాధారణ వ్యాధులకు సంబందించిన మందులను స్పెషలిటీ వైద్యుల సమక్షంలో ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ పాడి పశువులు గ్రామాభివృద్ధికి ఆవశ్యకమని, పశువుల పేడతో వ్యవసాయం లాభసాటిగా మారుతుందని తెలిపారు. అధిక ఎరువులు భూమిలో వేయడం వల్ల భూసారం దెబ్బతిని పంట దిగుబడి తక్కువ వస్తుందని, అధిక రసాయన ఎరువులు వాడిన పంట ను తినడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తున్నాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఒక పాడి పశువును పెంచుకొని గ్రామ అభివృద్ధికి పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూర్గుల నాగరాజు, ఉప్పల్ పశువైద్యాధికారి డాక్టర్ ప్లవన్ మజందర్, మండల పశువైద్యాధికారి డాక్టర్ ఏ. బాలకృష్ణ, గోపాల మిత్ర చక్రపాణి, వెటింజా, హిమాలయ కంపెనీ ప్రతినిధులు, పశువైద్య సిబ్బంది గ్రామపంచాయతీ సభ్యులు ర్యాకం చిరంజీవి, అంబర్గొండు శ్రీనివాస్, ఎండిగే రజిత పాల్గొన్నారు. ఈ పశువైద్య శిబిరంలో 106 పాడి పశువులకు చికిత్స చేసి ఉచితంగా మందులను ఇవ్వడం జరిగింది.

## పదవి విరమణ పొందిన ఎంపిడిఓ శ్రీధర్ కు ఘన సన్మానం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంతో పాటుగా వివిధ మండలాల్లో ఎంపిడిఓ పనిచేసి పదవి విరమణ పొందిన మెరుగు శ్రీధర్ దంపతులకు ఆర్‌డిఓ మహేష్, జిల్లా పంచాయితీ అధికారి జగదీశ్వర్, తహశీదార్లు రాజమల్లు, భాస్కర్, ఎంఈఓ శోభారాణి, సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు,



సిబ్బంది ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదని, ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న సమయములో ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరికీ అందేలా కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు అంజయ్య, సర్పంచులు దాసారపు సరోజన, గెల్లు శ్రీనివాస్, జడల శ్రీకాంత్, తిరుపతి గౌడ్, సంపత్ రెడ్డి, బావు సంపత్, మండల కుమార్, దాట్ల వీరస్వామి, తనకు సంధ్య, మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హుస్సేన్, ఉప సర్పంచ్ నామని విజేందర్ తో పాటు వివిధ గ్రామాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో సింహ గర్జన

**-జాగృతి, ఫార్వర్డ్ బ్లాక్, హెచ్ఎంఎస్ త్రిముఖ వ్యూహం**

**-కింగ్ మేకర్ గా మారుతుందా?**

**-బెంబేలెత్తుతున్న ప్రధాన పార్టీలు**




గోదావరిఖని, ప్రభాతవార్త:

నల్ల బంగారు గని, పారిశ్రామిక క్షేత్రం రామగుండం కార్పొరేషన్ రాజ కీయం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. ఇక్కడ గెలుపు గుర్రాలెవరో తేల్చుకోవడానికి ప్రధాన పార్టీలు కుస్తీ పడుతుంటే, నిశ్శబ్దంగా పావులు కదుపుతున్న ఖిసింహంఖిగుర్తు (ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్) ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ముఖ్యంగా తెలంగాణ జాగృతి, కార్మిక సంఘం హెచ్ఎంఎస్ మరియు ఫార్వర్డ్ బ్లాక్ మధ్య కుదిరిన సమన్వయం.. ఈ ఎన్నికల్లో ఖికింగ్ మేకర్ఖి పాత్ర పోషించబోతోందన్న విశ్లేషణలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.

### కొంప ముంచే కలయికేనా?

సాధారణంగా రామగుండంలో ప్రధాన రాజకీయ పార్టీల మధ్యే పోటీ ఉంటుంది. కానీ ఈసారి సీన్ మారింది. తెలంగాణ జాగృతి క్షేత్రస్థాయిలో ఉన్న తన కేడర్‌ను ఖిసింహంఖి గుర్తు వైపు మళ్లించడం, దానికి తోడుగా హెచ్ఎంఎస్ కార్మిక బలం తోడవ్వడం ఒక వింత పరిస్థితిని తెచ్చిపెట్టింది. ఈ కలయిక కేవలం ఓట్ల చీలికకే పరిమితం అవుతుందా లేక ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపు అవకాశాలను దెబ్బతీస్తుందా అన్న భయం ఆయా పార్టీల నేతల్లో స్పష్టంగా కనిపిస్తోంది. “సింహం గుర్తు ఈసారి కొంప ముంచేలా ఉందే“ అని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

### టికెట్ల కోసం సింహం ముందు క్యూ!

ప్రధాన పార్టీల్లో టికెట్ల లొల్లి తారాస్థాయికి చేరింది. ఏళ్ల తరబడి పార్టీని నమ్ముకున్న వారికి కాకుండా, ఇతర పార్టీల నుండి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారన్న అసంతృప్తి పెరిగిపోయింది. ఈ అసంతృప్త నేతలందరికీ ఇప్పుడు ఖిసింహంఖి గుర్తు ఒక వరంగా మారింది.

### అసమ్మతి నేతల ఆశ్రయం

ప్రధాన పార్టీల నుండి టికెట్ ఆశించి భంగపడ్డ వారు, గెలుపు గుర్రాలుగా పేరున్న నాయకులు ఇప్పుడు ఫార్వర్డ్ బ్లాక్ బి ఫామ్ కోసం క్యూ కడుతున్నారు.బలమైన క్యాడర్ ఉండి, గుర్తు లేక ఇబ్బంది పడుతున్న వారికి ఈ కూటమి ఒక వేదికగా మారింది. దీంతో రామగుండం కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో అభ్యర్థుల ఎంపికలో ఫార్వర్డ్ బ్లాక్ కు ఇబ్బడిముబ్బడిగా దరఖాస్తులు అందుతున్నాయి.

### సింహం పంజా విసురుతుందా?

గత ఎన్నికల్లో కంటే ఈసారి రామగుండం పోరు అత్యంత రసవత్తరంగా మారింది. సింహం గుర్తుపై పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎంతవరకు ప్రభావం చూపుతారనేది పక్కన పెడితే, వారు చీల్చే ఓట్లు ఎవరి గెలుపును ఆపుతాయనేదే ఇప్పుడు అసలైన ప్రశ్న. అటు అధికార పక్షం, ఇటు ప్రధాన ప్రతిపక్షం.. ఇద్దరికీ ఖిసింహంఖి గుర్తు ముచ్చెమటలు పట్టిస్తోంది. ఫలితాల తర్వాత ఈ కూటమి రామగుండం పీఠాన్ని శాసించే స్థాయికి చేరుతుందో లేదో చూడాలి.

# ఆర్‌జి-1 ఏరియా డిప్యూటీ సూపరిండెంట్‌కు ఘన సన్మానం

గోదావరిఖని ,ప్రభాతవార్త:

ఆర్‌జి-1 ఏరియాలోని పర్సనల్ విభాగంలో డిప్యూటీ సూపరిండెంట్‌గా వివిధ గనులు, విభాగాల్లో 37 సంవత్సరాల పాటు సేవలందించి శనివారం పదవి విరమణ పొందిన తిప్పర్తి నాగేశ్వర చారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రామగుండం ఏరియా-1 జీఎం కార్యాలయ సమావేశ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో ఏరియా-1 జీఎం డి. లలిత్ కుమార్ పూలమాలలు, శాలువాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, నాగేశ్వర చారి తన సేవా కాలంలో క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ అధికారులూ, ఉద్యోగులూ అందరి మన్ననలు పొందారని తెలిపారు. పదవి విరమణ ప్రతి ఉద్యోగి జీవితంలో అనివార్యమని, ఆయన శేష జీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సాగాలని ఆకాంక్షించారు. సంస్థ అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు.అనంతరం జీఎం కార్యాలయానికి



చెందిన వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు నాగేశ్వర చారిని శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఏఐటీయూసీ ప్రతినిధి పద్మ, సీఎంఓఏ ప్రతినిధి క్రాంతి కుమార్, సీనియర్ పీఓలు శ్రావణ్ కుమార్, హనుమంత రావు, అధికారులు మెహనరావు, సురేష్, పర్సనల్ విభాగం ఉద్యోగులు దేవచారి, రమేష్, సంతోష్, అనిత, దివ్యారెడ్డి పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ లను దర్శించుకున్న డిసిపి, ఏసిపి

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలం,కొలనూరు లో సమ్మక్క, సారలమ్మల జాతర మహోత్సవం సందర్భంగా గద్దెల పై కొలువుతీరిన సమ్మక్క సారలమ్మ కు శనివారం మొక్కులను చెల్లించుకున్న పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి నాయక్ తో పాటు ఎసిపి గజ్జికృష్ణ ముందుగా సమ్మక్క సారలమ్మను సందర్శించుకోవడానికి వచ్చిన డిసిపి, ఏసిపి లకు స్వాగతం పలికి వారిని సన్మానించిన సమ్మక్క సారలమ్మ జాతర నిర్మాణ కమిటీ తోపాటు స్థానిక సర్పంచ్ స్థానిక నాయకులు అనంతరం డిసిపి ,ఎసిపి లు సమ్మక్క సారలమ్మ లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి అక్కడే కొలువై ఉన్న గోవిందరాజు, పడిగిద్ద రాజును దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం



డిసిపి రామ్ రెడ్డి నాయక్ మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు పగటి బందీగా నిర్వహించారని అన్నారు వారి వెంట సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి ఎస్సై దీకొండ రమేష్ ఉన్నారు

## ఉద్యమకారుల సంక్షేమాన్ని సాధించుకుందాం

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండలం కొలనూర్ శ్రీ సమ్మక్క సరలమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీర్వాదంతో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమాన్ని సాధిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు , రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణల నాయకత్వంలో ఉద్యమకారుల అందరికీ న్యాయం జరిగే విధంగా చూస్తామని తెలిపారు ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం మీద తమకు పూర్తి విశ్వాసం ఉందని.రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో జీవించాలని కోరారుఈ కార్యక్రమంలో జంగం కొమురయ్య , కుంచం మల్లయ్య , కసారపు ఐలయ్య ,మధు , రాజు ,రాహుల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## కేసీఆర్‌కు నోటీసులివ్వడం తెలంగాణ గడ్డను అవమానించడమే

**-ఆకుల స్వామి వివేక్ పటేల్ ధ్వజం**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమ సారథి, ప్రత్యేక రాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకి నోటీసులు జారీ చేయడంపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ మరియు మున్నూరుకాపు సంఘం యూత్ స్టేట్ కన్వీనర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ తీవ్రంగా స్పందించారు. కేసీఆర్‌ని వేధించడం అంటే తెలంగాణ నేలను, ఇక్కడి ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించడమేనని ఆయన మండిపడ్డారు. శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడపించిన గొప్ప నాయకుడిపై అక్రమ కేసులు బనాయించాలని చూడటం దుర్మార్గమన్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో ఎన్నో నిర్బంధాలను, వందలాది అక్రమ కేసులను ఎదుర్కొని నిలబడిన చరిత్ర కేసీఆర్‌దని ఆయన గుర్తు చేశారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా, ఎన్ని కుట్రలు చేసినా భయపడే ప్రసక్తే లేదని, ఎందుకంటే తాము ఏ తప్పూ చేయలేదని వివేక్ పటేల్ స్పష్టం చేశారు. ప్రభుత్వాలు మారినా తెలంగాణ ప్రజల పక్షాన పోరాటం ఆగదని, అక్రమ కేసులకు తలొగ్గేది లేదని ఆయన హెచ్చరించారు. తెలంగాణ ప్రయోజనాల కోసం, కేసీఆర్ నాయకత్వం కోసం క్షేత్రస్థాయిలో పోరాడుతూనే ఉంటామని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

## రఘునందన్ రెడ్డి మృతి పట్ల పుట్ట మధూకర్ సంతాపం

**-కాసులపల్లిలో పార్థివ దేహానికి నివాళులర్పించిన మంథని మాజీ ఎమ్మెల్యే**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సోదరుడు దాసరి రఘునందన్ రెడ్డి అకాల మరణం చెందడం పట్ల మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామంలో రఘునందన్ రెడ్డి నివాసానికి చేరుకున్న పుట్ట మధూకర్, ఆయన పార్థివ దేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ, రఘునందన్ రెడ్డి మరణం దాసరి కుటుంబానికే కాక, ఈ ప్రాంతానికి తీరని లోటని అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ నివాళులర్పించిన వారిలో పుట్ట మధూకర్ వెంట పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలున్నారు.

## జూలపల్లి మండల స్థాయి సీఎం కప్ ఎంపిక పోటీలు


జూలపల్లి, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రీడా కార్యక్రమమైన సీఎం కప్ 202526 క్రీడా పోటీలలో భాగంగా జూలపల్లి మండల స్థాయి ఎంపిక పోటీలను ఫిబ్రవరి 2వ,3వ తేదీలలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పద్మజ,తహసిల్దార్ గిరి, ఎంఈఓ సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపిక పోటీలను మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాలుర పాఠశాలలో జరుగుతాయి. కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్ పోటీలలో ఎంపిక నిర్వహించడం జరుగుతుంది.ఈ పోటీలలో ఆటల వారీగా రిజిస్ట్రేషన్ ఫారం, ఆధార్ కార్డుతో ఉదయం 9 గంటలకు హాజరుకావలెను. మిగతా విషయముల కొరకు దాసరి రమేష్ పిఈటి 9490674874 ను సాంప్రదించగలరు.

## కోతుల దాడిలో వరి పంట ధ్వంసం

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:

కోతుల దాడిలో వరి పంటలు ధ్వంసం అవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన మల్లెవేని మహేష్ అనే రైతు వరి పంటలో కోతుల మంద చేరి పంటను ధ్వంసం చేశాయి. కోతుల బెడదతో నిత్యం పంటకు కాపలా కాయాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు.కోతులను తరిమినా దాడులు చేసేందుకు ఎగబడుతున్నాయని పలువురు రైతులు వాపోతున్నారు.అధికారులు స్పందించి కోతుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని రైతులు కోరారు.



# వరద కాలువల నుండి అక్రమ మట్టి తరలింపుపై ఫిర్యాదు

మేడిపల్లి, ప్రభాతవార్త:

మేడిపల్లి మండల పరిధిలోని కొండాపూర్, విలయతాబాద్ గ్రామాల పొలిమేరలలో గల వరద కాలువల నుండి గత కొన్ని నెలలుగా అక్రమంగా మోరం మట్టిని టిప్పర్ లారీల ద్వారా తరలిస్తున్నట్లు గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తుల కళ్లుగప్పి ప్రతిరోజూ రాత్రి 10 గంటల నుంచి తెల్లవారుజాము 5 గంటల వరకు ఈ అక్రమ మట్టి తరలింపు జరుగుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని వారు పేర్కొన్నారు. ఈ చర్యల వల్ల భారీ టిప్పర్ లారీలు గ్రామీణ రహదారులపై తిరుగుతూ రోడ్లు పూర్తిగా ధ్వంసమై, పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయని తెలిపారు. దీంతో రైతులు, వాహనదారులు, మహిళలు, విద్యార్థులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. అక్రమ



మట్టి తరలింపుతో భవిష్యత్తులో గ్రామాలకు అవసరమైన మట్టి వనరులు కొరతకు గురయ్యే ప్రమాదం ఉందని, మేడిపల్లి మండల తహసీల్దార్‌కు ఫిర్యాదు అందజేశామన్నారు. రెవెన్యూ అధికారులు, జిల్లా కలెక్టర్, సంబంధిత పోలీస్ శాఖ, గ్రామపంచాయతీలకు నోటీసుల కాపీలు సమర్పించామని తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి అక్రమ మట్టి తరలింపును పూర్తిగా నిలిపివేయాలని, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ధ్వంసమైన గ్రామ రహదారులను వెంటనే పునరుద్ధరించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే గ్రామస్తులందరూ కలిసి శాంతియుత ఉద్యమానికి దిగాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వికాస ఐక్యవేదిక నాయకులు ఎద్దండి భూమయ్య, పిట్టల నారాయణ, చెరుకూరి రాజేశం, ఎదలపురం దుబ్బరాజం, మునుగోరి హనుమంతు, దప్పు ప్రేమ్ కుమార్, బొల్లారపు బాబు, పెద్దలాపురం గంగారాజం, దప్పు భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త




## నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షునిగా రమేష్



చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షునిగా గర్శకుర్తి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు నూతన పట్టణ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గం రెండు సంవత్సరాలపాటు తమ కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఈ నూతన కార్యవర్గాన్ని తాజా మాజీ అధ్యక్షులు శ్రీ గాద రాజు నాయి ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షునిగా గర్శకుర్తి రమేష్ నాయి , ఉపాధ్యక్షులుగా శ్రీ గాద లక్ష్మణ్ నాయి , ప్రధాన కార్యదర్శిగా గర్శకుర్తి కనుకయ్య నాయి , కోశాధికారిగా శ్రీ గాద నారాయణ నాయి , సహాయ కార్యదర్శి గా శ్రీ గాద సాగర్ నాయి లను ఎన్నుకున్నామని తాజా మాజీ అధ్యక్షుడు శ్రీగాద రాజు నాయి తెలిపారు.

## జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినందన



భీమారం, ప్రభాతవార్త:

భీమారం మండలంలోని మోత్కురావుపేట గ్రామానికి చెందిన పిట్టల నవదీప్, గోవిందారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతూ జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక కావడం అభినందనీయం అని భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నరేష్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి నవదీప్‌ను ఘనంగా అభినందించి సన్మానించి, విద్యార్థికి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో ముందుకు రావడం గర్వకారణమని, ఇలాంటి విజయాలు మరెందరికో ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో నవదీప్ ఇంకా ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మోత్కురావుపేట సర్పంచ్ ఏనుగుల లచ్చన్న, గోవిందారం సర్పంచ్ పుల్లూరి ఉమాదేవి- దేవయ్య, ఉపసర్పంచ్ బింగి స్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు కుక్కునూరి గంగారం, ఉపాధ్యక్షులు గొల్లపెల్లి వెంకటేష్, భుమల్ల మహేష్, బైకం రాకేష్, దంచెట్టి రాజేశం, బొడ్డు దామోదర్, కార్కూరి మల్లేశం, కార్కూరి రాజేశం, కార్కూరి శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## వరి పొలాల పరిశీలన



మేడిపెల్లి, ప్రభాతవార్త:

మేడిపెల్లి మండల కేంద్రంలోని వరి పొలాలను శనివారం మండల వ్యవసాయ అధికారి ఎ.ఓ. షాహిద్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా వాతావరణ మార్పుల కారణంగా పగలు-రాత్రి ఉష్ణోగ్రతల్లో ఏర్పడుతున్న హెచ్చుతగ్గులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ పరిస్థితుల్లో వరి పంటపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా తేమ స్థితిని పరిశీలించుకుంటూ పంటను కాపాడుకోవాలని తెలిపారు. పొలాల్లో జింక్ లోపం కనిపించినట్లయితే రైతులు వెంటనే 12 శాతం జింక్ ద్రావణాన్ని ఆదనంగా స్ప్రే చేసుకోవాలని సూచించారు. జింక్ లోపం వల్ల వరి ఆకులు పసుపు పచ్చగా మారడం వంటి లక్షణాలు కనబడతాయని, అలాంటి మార్పులను రైతులు గమనించాలని తెలిపారు. సకాలంలో పోషక లోపాలను సరిదిద్దుకుంటే దిగుబడులు మెరుగుపడతాయని, నాణ్యమైన పంట సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు దశరథ రెడ్డి, రాజు, లింగారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోరులు అందరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలి

చొప్పదండి ప్రభాతవార్త,




పోరులు అందరూ ఎన్నికల ప్రవర్తన నియమాలని తప్పకుండా పాటించాలని ఎస్సై ఎస్ నరేష్ రెడ్డి అన్నారు. మునిసిపాలిటీ ఎన్నికలకు సంబంధించి, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున పోరులు అందరూ ఎన్నికల మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని కోరారు డబ్బు, మద్యం, బహుమతులు పంపిణీ చేయడం లేదా స్వీకరించడం లేదా ఓటర్లను ప్రభావితం చేయడానికి ఏవైనా ప్రేరేపణలు చేయడం ఎన్నికల చట్టాల ప్రకారం తీవ్రమైన నేరం అని తెలిపారువాటికి పాల్పడిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు ప్రజల శాంతిభద్రతలకు, ఎన్నికల నిర్వహణకు భంగం కలిగించే ఏ ప్రయత్నమైన చట్ట ప్రకారం కఠినంగా ఉంటుందన్నారు ఎవరైనా బెల్టుషాపులు నడిపిన, మాదక ద్రవ్యాలు వినియోగించిన, అమ్మిన, అసాంఘిక కార్యకలాపాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారుఅభ్యర్థులు గాని, వారి అనుచరులు ఎవరైనా సోషల్ మీడియాలో లేదా వాట్సాప్ వంటి మాధ్యమాలలో వ్యక్తిగత దూషణలు చేసిన ప్రజా శాంతికి భంగం కలిగించేలా పోస్ట్ లు చేసిన అతనితో పాటు గ్రూప్ అడ్మిన్ లపై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని తెలిపారుఅభ్యర్థులు ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు, ఊరేగింపులు తీయటం ప్రచార వాహనాలు, స్పీకర్లు వినియోగించటం ఎన్నికల నిబంధనల ఉల్లంఘన కిందకి వస్తుందనిముందస్తు అనుమతి తప్పనిసరి. అని తెలిపారు

## నామినేషన్ ల పరిశీలన పూర్తి

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా శనివారం నామినేషన్ల పరిశీలన చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రవీందర్ తెలిపారు. 33 వార్డులకు గాను 190 మంది అభ్యర్థులు 337 నామినేషన్లు దాఖలు చేయగా అన్ని నామినేషన్లు ఆమోదించినట్లు తెలిపారు. ఇందులో బిజెపి 38, సీపీఐ 2, సిపిఐఎం 2, కాంగ్రెస్ 61, ఎంఐఎం 13, బీఆర్ఎస్ 46, ఫార్వర్డ్ బ్లాక్ 1, ఇతరులు 2, ఇండిపెండెంట్ 20 మంది అభ్యర్థులు నామినేషన్లు పరిశీలించి ధ్రువీకరించామన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శ్శ




భీమారం, ప్రభాతవార్త :

భీమారం మండలంలోని గోవిందారం గ్రామానికి చెందిన చిర్లవంచ సుమ, బొడ్డు శంకర్, బిట్టు గంగు లు అనారోగ్యంతో ఇటీవల మరణించగా, వారి కుటుంబాలను ఈ రోజు భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వారి వెంట ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుల్లూరి ఉమాదేవి- దేవయ్య, ఉపసర్పంచ్ బింగి స్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు శేఖర్, వెంకటేష్, మధు, అరవింద్ బాబు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కొత్త వెంకట గిరి రోడ్డులో డోజర్‌తో చెత్త తొలగింపు

తల్లాడ, జనవరి 31, ప్రభాతవార్త

మండల పరిధిలోని బిల్లుపాడు నుంచి కొత్త వెంకటగిరి వెళ్ళే రోడ్డు అధ్వాన్నంగా ఉండటంతో సర్పంచ్ దీవెల వెంకటేశ్వరరావు డోజర్‌తో రోడ్లను శుభ్రం చేయించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రోడ్డుకు రెండు వైపులా చెత్తా చెదారంతో పాటు ముళ్ళ కంచెతో ప్రజలు ఇబ్బందులు పడుతుండగా ఎన్నికల ముందు రోడ్డును రెండు ప్రక్కల శుభ్రం చేయిస్తామని హామి ఇచ్చిన నేపథ్యంలో శనివారం డోజర్‌తో శుభ్రం చేయించడంతో పాటు వీధి దీపాలు కొత్తవి అమర్చడంతో కొత్త వెంకటగిరి గ్రామం శుభ్రతలో ఆదర్శంగా నిలిచింది. మిగిలిన రోడ్లను కూడా త్వరలో డోజర్ ద్వారా చెత్తా చెదారం తొలగించి పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రుద్రాక్ష రామకృష్ణావారి, పంచాయితీ కార్యదర్శి షేక్ మీరా పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

మల్యాల /ప్రభాతవార్త

రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మల్యాల మండలం పెన్షనర్ల సంఘం మల్యాల మండల శాఖ డిమాండ్ చేసింది, శనివారం యూనిట్ సభ్యులు సమావేశం నిర్వహించారు, 2024 మార్చి నెల అనంతరం పదవి విరమణ చేసిన ఉద్యోగులకు రావలసిన బెనిఫిట్స్ ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో నగదు రహిత చికిత్సల ఇబ్బందులను తొలగించాలన్నారు, అంతేకాకుండా ప్రభుత్వం బకాయి ఉన్న ఐదు డిఏలను వెంటనే మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు, సమావేశంలో పెన్షనర్ల సంఘం అధ్యక్షులు సుభాష్ రావు, ప్రధాన కార్యదర్శి గాలి పెల్లి అంజయ్య, తోపాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు,

## బుజ్జగింపుల పర్వం..

వేములవాడ, ప్రభాతవార్త

వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో బుజ్జగింపుల పర్వం మొదలైంది. మున్సిపల్ పరిధిలోని 28 వార్డులకు గాను 260 నామినేషన్లు దాఖలు అయ్యాయి. 3 వ తేదీ వరకు విత్ డ్రా లు చేసుకునే అవకాశం ఉంది. ఒకే పార్టీ నుండి టికెట్ వస్తుందనే నమ్మకం తో నామినేషన్లు వేశారు. బలమైన ప్రత్యర్థుల పై గెలవాలంటే జన, దన బలంతో సమీకరణాలు అవసరం అవుతాయి. కాబట్టి పార్టీ నుండి ఎక్కువమంది బరిలో ఉంటే ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్తితి ఉంటుంది. దీంతో ఏదో ఒక నామినేటెడ్ పదవులు ఇస్తామని ఆశ చూపి విత్ డ్రా చేయించేందుకు నాయకులు రంగంలోకి దిగి బుజ్జగింపులు చేస్తున్నారు. కలిసికట్టుగా కృషి తో ఉంటూ గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచిస్తున్నారు. టికెట్ ఆశించి భంగపడిన వాళ్ళు ఒక్కో వార్డ్ నుండి 5 మందికి పైగా నే ఉన్నారు. మూడో తేదీ వరకు ఎంతమంది ఉపసంహరించుకుంటారో బరిలో ఉంటారో తెలియనుంది.




# విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి

చందుర్తి ప్రభాతవార్త:





విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని చందుర్తి ఎంపిడిఓ ఎల్. రాధ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన సీఎం కప్ పోటీలు శనివారం ముగిసాయి, క్రీడల్లో గెలుపొందిన జట్లకు, అధికారులు, ప్రజా ప్రతినిధులు బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాధా మాట్లాడుతూ క్రీడలతో మానసిక ప్రశాంత లభిస్తుందన్నారు, క్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జిల్లెల రమేష్, సర్పంచులు, ఉపాధ్యాయులు, మండల పరిషత్ సిబ్బంది, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగి ఆత్మహత్య బాధాకరం

### -చందుర్తి బ్యాంకు మేనేజర్ విజయ్

చందుర్తి ప్రభాతవార్త:



తెలంగాణ గ్రామీణ బ్యాంకు భద్రాచలం రీజియన్‌లో డిఓ స్టాఫ్‌గా వర్క్ గా పనిచేస్తున్న చెరుకు వేణు గోపాల్ ఆత్మహత్య చేసుకోవడం బాధా కరమని చందుర్తి తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్, జగిత్యాల రీజియన్ ఆఫీసర్స్ అసోసియేషన్ రీజినల్ సెక్రటరి గుడిసె విజయ్ అన్నారు, వేణుగోపాల్ మృతికి సంతాపకంగా కొవ్వొతుల ర్యాలీ నిర్వహించి అతని ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు, ఆత్మహత్యలతో సాధించేది ఏమీ లేదని చెప్పారు, ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ రీజినల్ సెక్రటరీ అనిల్, సెంట్రల్ కమిటీ మెంబెర్ సంతోష్, ఆఫీసర్స్ ఏఆర్ఎస్ కిరణ్ ప్రశాంత్, తిరుపాల్, ఐలేష్, రంజిత్ ,మహేష్, రమేష్, నరేష్, మోహన్, శృతి, మమత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గాయకుడు
# గద్దర్ జయంతి వేడుకలు

ప్రభాతవార్త కోనరావుపేట:



కోనరావుపేట మండల కేంద్రంలో ప్రజా గాయకుడు గద్దర్ 77వ జయంతి వేడుకలను ఘనంగానిర్వహించారుకోనరావుపేటఅంబెడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా యాస శ్రీనివాస్, బత్తుల దీపక్, జింక వెంకటి యూత్ నాయకులు బండి ప్రభాకర్ తదితరులు ఉన్నారు

## విద్యార్థులు విద్యతో పాటు
# క్రీడల్లో రాణించాలి

ప్రభాతవార్త కోనరావుపేట:






విద్యార్థులు విద్యతోపాటు క్రీడాలో రాణించాలని మండల విద్యాధికారి మురళి నాయక్ ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి అన్నారు. కొనరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో నిర్వహించిన సీఎం కప్ పోటీలు శనివారం ముగిసాయి, క్రీడల్లో గెలుపొందిన జట్లకు, అధికారులు, ప్రజా ప్రతినిధులు బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో కలిసి మానసిక ప్రశాంత లభిస్తుందన్నారు, క్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడా పోటీల్లో కబడ్డీ పురుషుల విభాగంలో కొనరావుపేట క్లస్టర్ మొదటి బహుమతి సాధించగా నిమ్మ పెల్లి క్లస్టర్ రెండో బహుమతి సాధించారు మహిళల విభాగంలో నిమ్మ పెల్లి క్లస్టర్ మొదటి స్థానం రెండో స్థానం కొనరావు పేట క్లస్టర్ నిలిచింది అట్లాంటిక్ అండర్ 18 పురుషుల కోకో విభాగంలో మల్కాపేట క్లస్టర్ మొదటి స్థానంలో నిలిచింది మహిళల విభాగంలో మల్కాపేట క్లస్టర్ మొదటి స్థానంలో నిల్వగా నిజాంబాద్ క్లస్టర్ రెండవ స్థానం నిలిచింది అండరి 18 వాలీబాల్ మహిళల విభాగంలో నిజాంబాద్ క్లస్టర్ మొదటి బహుమతి సాధించగా సుద్దాల క్లస్టర్ రెండవ బహుమతి సాధించారు క్రీడలకు ప్రజా ప్రతినిధులు అధికారులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ సర్పంచులు, బోయిన దేవరాజు . మస్కూరి కాశీరాం . మిరియాల కర్ బాలాజీ ఉపాధ్యాయులు మండల పరిషత్ సిబ్బంది, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నేడు సనుగులలో శ్రీ గోవిందరాజుల స్వామి వారి కళ్యాణం

### -భారీగా తరలిరానున్న భక్తజన సందోహం
### -కళ్యాణానికి ముస్తాబైన స్వామి వారు

చందుర్తి ప్రభాతవార్త:




చందుర్తి మండలం సనుగుల గ్రామంలో ప్రహల్లాద పర్వతం పై వెలిసిన శ్రీ గోవిందరాజుల స్వామి వారి కళ్యాణం స్వస్తిశ్రీ విశ్వనామ సంవత్సర మాఘశుద్ధ పౌర్ణమి ఆదివారం రోజున ఉదయం 11 గంటల 45 నిమిషాలకు స్వామి వారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ శాశ్వత కమిటీ చైర్మన్ ఉప్పుగంటి గోవిందరావు తెలిపారు, ప్రతి సం వత్సరం మాఘశుద్ధ పౌర్ణమి రోజున స్వామివారి కళ్యాణాన్ని, జాతరను వైభవంగా నిర్వహించడం జరుగుతుంది, స్వామి వారి కళ్యాణాన్ని పుర స్కరించుకొని ఆలయాన్ని రంగులతో ముస్తాబు చేశారు, వేలాదిమంది స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించేందుకు గుట్ట కింద కళ్యాణ మండపంలో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు, ఈ సందర్భంగా భక్తులకు మంచినీటి సౌకర్యం, అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు సర్పంచి బొడిగె లావణ్య అనిల్ తెలిపారు. స్వామివారి కళ్యాణానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ కోరారు.

## బిజెపిలో చేరిన సనుగుల వార్డు సభ్యులు

చందుర్తి ప్రభాతవార్త:

చందుర్తి మండలం సనుగుల గ్రామానికి చెందిన పలువురు శనివారం భారతీయ జనతా పార్టీలో చేరారు. రామారావు పల్లె గ్రామ సర్పంచ్ నరాగుల వాణి గంగస్వామి ఆధ్వర్యంలో సనుగుల వార్డు సభ్యులు ఎగోలపు గణేష్ గౌడ్, బూర్ల రెడ్డి, పాక్స్ మాజీ డైరెక్టర్ గోపాల్ నాయకులు మోకెనపల్లి మల్లేశం, పిట్టల శ్రీనివాస్ , మొకినేపల్లి సురేష్, మల్యాల కృష్ణ, దుంపేట లక్ష్మీనారాయణ, యాస వేణు, మారుపాక దేవయ్య, పిట్టల చిరంజీవి, దుంపేట ప్రశాంత్, మారు శశిపాల్ రెడ్డి, వంతడుపుల రమేష్ తో పాటు పలువురు బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి చెన్నమనేని వికాస్ రావు సమక్షంలోబీజేపీ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా చెన్నమనేని వికాస్ రావు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి వారికి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు, పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పార్లమెంటు పరిధిలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను చూసి బిజెపిలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షులు మొకిలే విజేందర్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, వేములవాడ మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ శ్రీ సిరికొండ శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు మార్త సత్తయ్య, రామారావు జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటేశ్వరరావు, రాకేష్ వేములవాడ అర్బన్ మండల అధ్యక్షులు శ్రీ బుర్ర శేఖర్ నాయకులు మర్రి మల్లేశం, హనుమయ్య చారి, తిరుమలరెడ్డి, నక్క మల్లేశం, వంతడుపుల సుధాకర్, చిర్రం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు మానసికోల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి

## తహసిల్దార్ సుమన్

రామగిరి ప్రభాతవార్త:

క్రీడలు మానసికోల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని తాసిల్దార్ పర్నాంది సుమన్, ఎంపీడీవో బద్రి శైలజ రాణి అన్నారు. రెండవ విడత సీఎం కప్ మండల స్థాయి పోటీలు శనివారం మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథులుగా హాజరై వీరిరువురు పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులను పేరుపేరునా పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులకు క్రమశిక్షణ తప్పనిసరి అని, ఆటలతో శారీరక దృఢత్వం వస్తుందని ఇది చదువులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. క్రమశిక్షణ కలిగిన క్రీడాకారులు క్రీడల్లో రాణిస్తారని, క్రీడల్లో గెలుపో టములు సహజమని, వీటిని క్రీడా స్పూర్తితో స్వీకరించాలని అన్నారు. అనంతరం జరిగిన, కబడ్డీ, వాలీబాల్,ఖోఖో, పోటీల్లో మంథని జేఎన్టీయూ జట్టు గెలుపొందాయి. సీఎం



కప్ మండల ఇన్చార్జి సతీష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండ్ దేవరకొండ ఉమేష్, ఫిజికల్ డైరెక్టర్ పింగిలి కృష్ణారెడ్డి, జి. సునీల్ కుమార్, కోటి, రంజిత, సీనియర్ అసిస్టెంట్, రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్, ఎండి షరీఫ్, కార్యదర్శులు, గంగుల సంతోష్, గుగులోతు ప్రేమలత, స్వప్న, వెంకటేష్, నజ్మా, రమేష్ , శ్యామ్, రత్నాకర్ , శ్రీధర్ , రాకేష్, వేణు, సతీష్ పాల్గొన్నారు.

# అందరి మన్ననలు పొందేవారే ఉపాధ్యాయులు

## ఎం.ఈ.ఓలు ఎనగందుల కొమురయ్య, జింక మల్లేశం

రామగిరి ప్రభాతవార్త:

అందరి మన్ననలు పొందే వారే ఉపాధ్యాయులని రామగిరి మండల ఎం.ఈ.ఓ ఎనగందుల కొమురయ్య, రామగుండం ఎం.ఈ.ఓ జింక మల్లేశం అన్నారు. రామగిరి మండలం చందనాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఓడ్నాల ప్రశాంత రాణికొండు రవీందర్ రావు పదవి విరమణ సందర్భంగా శనివారం వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 42 సంవత్సరాలు సుదీర్ఘంగా ఉపాధ్యాయ వృత్తిని కొనసాగించేవారు తక్కువగా ఉంటారని ఆయన అభిప్రాయ పడ్డారు. ప్రభుత్వ ఉద్యోగంలో పదవీ విరమణ అనేది సహజమని తదనంతరము ఆరోగ్యం కాపాడుకుంటూ "ప్రశాంత" జీవనం గడపాలని ప్రశాంత రాణీ ని వారు కోరారు. స్థానిక ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, బంధువులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు



ఎం.లక్ష్మి, సర్పంచ్ లు కొండా మంజులశ్రీనివాస్, పల్లె ప్రతిమ,పీవీరావు(రత్నాపూర్), ఎర్రవెల్లి కృష్ణ వేణినరేష్ రావు(దుబ్బా పల్లి), కాంగ్రెస్ మండల కన్వీనర్ పేరల.ఉమ మహేశ్వర రావు,తో పాటు ఉపాధ్యాయులు మల్లేశం, రాచర్ల శ్రీనివాస్,నరేష్ , వెంకటేశ్వర్ రావు, బుర్రి శ్యామ్,సారయ్య, అంజనీ కుమార్, రవీందర్ రెడ్డి, నరేందర్, నాగరాజు, స్వరూప,నిర్మల మేరీ,అన్నపూర్ణ,పూర్ణచందర్, డాక్టర్ కొండు మోనిక,కొండు అభినవ్,కెక్కర్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని మున్సిపల్ లో 155 నామినేషన్లు సక్రమం

### మూడు నామినేషన్ల తిరస్కరణ



మంథని ప్రభాతవార్త ;

మున్సిపల్ ఎన్నికలలో భాగంగా శనివారం నామినేషన్ల స్క్రూటీని అనంతరం 158 నామినేషన్ల గాను 155 నామినేషన్లు ఆమోదిం ఆమోదిం చినట్లు అసిస్టెంట్ ఎన్నికల అధికారి మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు. 13 వార్డులకు గాను మొత్తం 107 మంది అభ్యర్థులు 158దరఖాస్తులు సమర్పించారని అందులో 3 దరఖాస్తులు తిరస్కరణకు గురయినట్లు తెలిపారు. దీనిలో ముగ్గురు అభ్యర్థులకు సంబంధించిన నామినేషన్ దరఖాస్తులను తిరస్కరించినట్లు తెలిపారు. మొత్తం అభ్యర్థులు 107 మంది కాగా 155 దరఖాస్తులు ఆమోదయోగ్యమైనవిగా ఆయన తెలిపారు.

## ఘనంగా గద్దర్ జయంతి వేడుకలు

రామగిరి ప్రభాత వార్త:

రామగిరి మండలం సెంటినరీ కాలనీలో రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం ముందు అమరవీరుల స్థూపం వద్ద ప్రజా యుద్ధ నౌక గద్దర్ 78వ జయంతి ఉత్సాహ వేడుకలు శనివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ మలి దశ ఉద్యమంలో తన సాహిత్యం ద్వారా యావత్తు తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసిన విప్లవ కవి, గాయకుడు గద్దర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం ,రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్, చందుపట్ల ప్రతాపరెడ్డి, వడ్లకొండ రవి వర్మ ,తిరుపతి , వనం శేషగిరిరావు, వెంకటేశ్వర్లు,కట్కూరు శంకరయ్య, పట్నం సత్యనారాయణ, కొండ సమ్మయ్య,నాగరాజు, వేగొలపు మల్లయ్య, తోట మొండయ్య ,తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన ఎస్సీ సెల్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు కండే పోశం తండ్రి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను శనివారం ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ కోలేటి మారుతి పరామర్శించారు. మృతుడు మల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన మృతి పట్ల ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీలు ముస్త్యల శ్రీనివాస్, కొప్పుల గణపతి, ఇక్బాల్, మోత్కూరి నవీన్, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్పులో పాల్గొనేవారు సంప్రదించాలి : ఎంఈఓ.

ఓదెల, ప్రభాతవార్త:



సీఎం కప్పు క్రీడలు ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో సోమ, మంగళ వారాల్లో నిర్వహించబడతాయి. ఫిబ్రవరి 2న ఖోఖో , కబడ్డీ, అలాగే వాలీబాల్ క్రీడలు ఉంటాయని ఫిబ్రవరి 3 వ తేదీన అథ్లెటిక్స్ క్రీడలు ఉంటాయని క్రీడలలో టీం గేమ్ లలో పాల్గొనేవారు ఫిబ్రవరి 2 వ తేదీ ఉదయం 10 గంటలకు రిపోర్ట్ చేయాలి. అథ్లెటిక్స్ లో పాల్గొనే క్రీడాకారులు ఫిబ్రవరి 3 వ తేదీ ఉదయం 10 గంటలకు రిపోర్ట్ చేయాలి. రిజిస్ట్రేషన్ చేసుకున్న ఫారం తోపాటు ఆధార్ కార్డు జిరాక్స్ వెంట తీసుకురావాలి ఏమైనా సందేహాలు ఉంటే శ్రీ హరికృష్ణ , పి.డి. ఉన్నత పాఠశాల పోత్కపల్లిలో సంప్రదించ గలరని ఎంఈఓ వై రమేష్ ఒక ప్రకటన తెలిపారు




## గద్దర్‌కు ఘనంగా నివాళ్ళు అర్పించిన ప్రజా సంఘాల నాయకులు

### గద్దర్ విగ్రహాన్ని పెట్రోల్ బంక్ సమీపంలో ఏర్పాటు చేయాలి

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం సూరయ్యపల్లి గ్రామ ప్రధాన కూడలిలో ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో ప్రజాయుద్ధనౌక గద్దర్ 76 జయంతినీ నిర్వహించారు. గద్దర్ పురస్కరించుకొని శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తాడిత పీడిత వర్గాలను తన ఆట పాట ద్వారా మేల్కొల్పి,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సహకరించిన విప్లవ గాయకుడు కవి, రచయిత గద్దర్ అని కొనియాడారు.గద్దర్ మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని,గద్దర్ జయంతిని ప్రతి ఏడాది ఇలాగే ఘనంగా జరుపుకోవాలన్నారు. అదేవిధంగా ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహాన్ని పాత పెట్రోల్ బంక్ సమీపంలో ఏర్పాటుచేసి గద్దర్ చౌక్ గా నామకరణం చేయాలనీ కోరారు.ఈ జయంతి కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు అప్పాల పోచమల్లు, సీనియర్ జర్నలిస్ట్ ఆర్ల బాపు,ఎడ్ల కిష్టయ్య, జంజర్ల శ్రీనివాస్,చిన్న మల్లయ్య,జనార్ధన్, అర్ల జ్ఞాని,జంజర్ల అమర్,జంజర్ల సుదర్శన్,అర్ల సందీప్, గొర్రెంకల సురేష్,అర్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం, నాగ పెల్లి, సింగిరెడ్డి పల్లె గ్రామంలో, పలు బాధిత కుటుంబాలను శనివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. నాగపల్లి గ్రామానికి చెందిన కలవేన శ్రీనివాస్, ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే సింగిరెడ్డి పల్లె మాజీ ఉపసర్పంచ్ నానువాళ్ల సంపత్ తండ్రి శ్రీనివాస్ మృతిచెందగా మరియు అడిచెర్ల రాజమ్మ ఇటీవల మరణించగ, వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాల ను పరామర్శించారు. మరియు కనవేన కొమురయ్య చెయ్యి ప్యాక్చర్ కాగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, కాపర బోయిన భాస్కర్, వేగోళపు శ్రీనివాస్ గౌడ్, పుల్లెల కిరణ్, ఎండి ఇబ్రహీం, జంగేటి రాజన్న, ఎల్లా గౌడ్, కోనేటి సతీష్, చెల్మయ, సారయ్య, శ్రీకాంత్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## పేద బిడ్డలు ఉన్నత చదువులు చదవాలి

ఐనవోలుసుబేదారి

ఉన్నత చదువులు చదివి..ఉన్నంతంగా ఎదగడమే లక్ష యంగా మాస్ సంస్థ పని చే స్తుందని ఉమ్మడి వరంగల్ జిల్లా మాస్ ఇంచార్జ్ డాక్టర్ సినపెల్లి విజయ్ కుమార్ అ న్నారు.మండలంలోని వెంక టాపురం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి రాడపాక భారత్ తండ్రి లేని నిరుపేద విద్యార్థి (దిజుళి కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ హైదరాబాద్ లో టు ఇయర్ చదువుతున్నాడు. చదువులో ఎంతో ప్రతిభ ఉ న్నా ఆర్థికంగా వెనకబడి ఉన్న కుటుంబం తల్లి కూలి చేసి చది విస్తున్న వీరి కుటుంబం నేప థ్యం తెలుసుకున్న "మహా ఆది సేవ సంస్థ సభ్యులు డాఖిజన్ను నరేందర్ సంస్థ దృష్టికి తీసుక వెళ్లగా శనివారం సంస్థ నుండి విద్యార్థికి కళాశాల ఫీజు పుస్త కాలు,హాస్టల్ వసతి 6 నెలలకు గాను సంస్థ నుండి రూ. 30, 400 ల ఆర్థిక సహాయం అంద జేశారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు డా ఖివిజయ్ కు మార్ మాట్లాడుతూ డా.. బి.ఆర్ అంబేద్కర్ పిలుపైన పే



బ్యాక్ టు ది సొసైటీ " అనే సిద్ధాంతం మీద మాస్ గత 6 సంవత్సరాలుగా మన రెం డు తెలుగు రాష్ట్రాలలో, దాదాపు 250 మంది పేద విద్యార్థులకు ..33,18,208 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఇరు తెలుగు రాష్ట్రాలలో అందించినట్లు తెలిపారు. ఎవరైనా నిరుపేద విద్యార్థులు ఉన్నత విద్యకై ఆర్థికపారమైన ఇబ్బంది ఉన్న , పేద విద్యా ర్థులకి సహాయం చేయదలచిన దాతలు క్రింద నెంబర్ 9010730380 కి కాల్ చేయగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్ సంస్థ సభ్యులు ఇరుగు వెంక్న,ఇల్లందుల బాబు, లింగాల శ్రీనివాస్, డా విక్రమ్ కుమార్, మునిగాల వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బూర్జువా పార్టీలతో పొత్తు కమ్యూనిస్టుల ఐక్యతకు విఘాతం

జనవరి 31, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:ఓట్లు సీట్ల కోసం బూర్జువా పాలక పార్టీలతో పొత్తులు పెట్టుకోవడం కమ్యూనిస్టుల ఐక్యతకు విఘాతం కల్గిస్తున్నదని ఎంసిపిఐ(యు) పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి అన్నారు. వామపక్ష సామాజిక ఐక్యతతోనే దేశంలో దోపిడి రహిత పాలనను అందించగలుగుతామని అందుకోసం పార్టీ యావత్తు కృషి చేయాలని పిలుపునిచ్చారు. శనివారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ ఏకశిల పార్కు వద్ద ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వల్లెపు ఉపేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... దేశంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలపై భారాలు వేయడంలో ప్రజావ్యతిరేక విధానాలు అవలంబించడంలో పోటీపడుతూ రాజకీయ లబ్ధి



కోసం ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ మతోన్మాద నియంతృత్వ పాలన సాగిస్తున్నారని అందుకు నిదర్శనం పెరిగిపోతున్న పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు నిరుద్యోగం ఆకలి చావులు ఆత్మహత్యలని అన్నారు ఈ ఆవిష్కరణలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి నీల రవీందర్, కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, జిల్లా కమిటీ సభ్యులు కర్ర సీతారాం రెడ్డి, ఏ ఐ సి టి యు జిల్లా కార్యదర్శి మొగిలి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు కూతురు ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాల పరిరక్షణ అందరి బాధ్యత

ప్రభాతవార్త సుబేదారి



:వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పూర్తిస్థాయి పట్టణ పరిధిలో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ స్థలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలతో పాటు అధికారులపై కూడా ఉందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.శనివారం రోజు ఉదయం న్యూ శాయంపేట, 31వ డివిజన్‌లో హనుమకొండ జిల్లా మహిళా, పిల్లలు, దివ్యాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూ.1.35 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ బాల సదనం (బాలికల) నూతన భవనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.సుమారు 100 మంది రక్షణ సంరక్షణ అవసరమున్న బాలికలకు ఆశ్రయం కల్పించేలా ఈ భవనం నిర్మించనున్నట్లు తెలిపారు. నిర్ణీత గడువులోపు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ మోహన్ రావు, శివశంకర్, డివిజన్ అధ్యక్షులు సురేందర్, ఆర్జేడీ ఝాన్సీ రాణి, జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి జయంతి, హనుమకొండ సిడిపివో విశ్వజ, కాజీపేట తహశీల్దార్ రాజ్‌కుమార్, టీజీఈడబ్ల్యుఐడిసి డీఈఈ రవీందర్, ఏఈ అజీజ్, బాలసదనం సూపరింటెండెంట్ కళ్యాణి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికి సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారక్క తల్లులను దర్శించుకున్న దేవుని చెప్పే ములుగు.ములుగు.దేవమ్మ

కాజిపేట్ జనవరి31(ప్రభాత వార్త)

కాజీపేట మండలం విష్ణుపురికి చెందిన ములుగు.దేవమ్మ, దేవుని చెప్పే దేవమ్మ భక్తితో, దైవ ఉపాసనలో మునిగిపోయి, దేవుని మహిమలను ఆయన సందేశాలను ఇతరులకు చెప్పేవ్యక్తి,ములుగు.దేవమ్మ దేవునితో దగ్గరి సంబంధం ఉన్న మహిళ దేవుడమ్మ, తల్లుల దర్శనం కోసం అగ్రంపహాడ్లో వెలసిన వనదేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను,ములుగు.కనకయ్య,ములుగు.దేవమ్మ, రాజు, ప్రేమలత, మనుమలు, కుటుంబ సమేతంగాదర్శించుకున్నారు.ఈ సందర్భంగా తల్లులకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.సమ్మక్కసారలమ్మ తల్లుల ఆశీస్సులతో ప్రజలు సుఖసంతో షాలతో,ఉండాలని,దేవమ్మ(దేవుడమ్మ)వేడుకొన్నారు.



## ఫర్టిలైజర్ యాప్ ద్వారా మాత్రమే యూరియా విక్రయాలు పరకాల ఏడిఏ, జగదీశ్వర్ రెడ్డి...

. దామెర జనవరి 31(ప్రభాత వార్త)



ఫర్టిలైజర్ డీలర్లు మరియు సొసైటీలు యూరియా విక్రయాలను ఫర్టిలైజర్ ఆప్ ద్వారా మాత్రమే చేయాలని తెలిపారు. రైతులు గూగుల్ ప్లే స్టోర్లో ఫర్టిలైజర్ ఆప్ ను డౌన్లోడ్ చేసుకొని వారి పంట వివరాలు నమోదు చేసిన అనంతరం జిల్లాలోని ఏదేని డీలర్ షాపు లేదా సొసైటీ వద్ద అందుబాటులో ఉన్న స్టాకు అనుగుణంగా బుక్ చేసుకోవచ్చు. బుకింగ్ గడువు ముగిసే లోపు బుక్ చేసుకున్న షాపు వద్ద నుంచి యూరియాను కొనుగోలు చేసుకోవాలి. ఈ యాప్ రైతులు సులభంగా యూరియాను కొనుగోలు చేయడానికి ఉపయోగపడుతుందని పిఎసిఎస్ సొసైటీని సందర్శించిన ఏ డి ఏ పరకాల జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అల్లే. రాకేష్, వ్యవసాయ విస్తరణ అధికారి అరుణ్, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలక్క తల్లులను దర్శించుకున్న ఎమ్మెల్యే.కె.ఆర్.నాగరాజు

కాజిపేట్ జనవరి31(ప్రభాత వార్త)



కాజీపేట మండలం పరిధిలోని అమ్మవారిపేటలో వెలసిన చిన్న మేడారం వెదురు కర్రలే దైవాలుగా గద్దెలే గర్భగుడులుగా కొలిసే దేవతలు శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా సమ్మక్క-సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెల వద్ద భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించి, గిరిజన సంప్రదాయాలకు అనుగుణంగా పూజారులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి,కేఆర్.నాగరాజు ఈ పవిత్ర సందర్భంలో వర్ధన్నపేట నియోజకవర్గం ప్రజలందరికీ సుఖశాంతులు, ఆరోగ్యం, ఆనందం కలగాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా, సమృద్ధిగా, శాంతియుతంగా వర్ధిల్లాలని అమ్మవార్లను మనస్ఫూర్తిగా పూజించారు.ఈ సందర్భంగా జాతర విజయవంతం చేసిన పోలీసు, మున్సిపాలిటీ, వైద్య, విద్యుత్, తదితర శాఖల వారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.ఎమ్మెల్యే వెంట టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్, నిమ్మాని.శేఖర్ రావు, చైర్మన్, కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్టీసీ సిబ్బందికి ఆహార పొట్లాలు

జనవరి 31, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:మేడారం జాతర విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ సిబ్బందికి ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం లో భాగంగ జనవరి 28, 29, 30 తేదీలలో కాజీపేట స్టేడియంలో వరంగల్ 2 డిపో కి చెందిన ఉద్యోగులకు ఆహార పొట్లాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ 2 డిపోకు చెందిన పెద్ది ఇంద్రారెడ్డి కండక్టర్, తన కుమారుడు పెద్ది చంద్రవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇనగాల వెంకటరామిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యం ద్వారా వరంగల్ 2 డిపో మేనేజర్ రవిచంద్ర చేతుల మీదుగా మేడారం జాతర విధులు నిర్వహిస్తున్న డిపో ఉద్యోగులందరికీ 3 రోజులపాటు ఆహార పొట్లాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ భవానీ తో పాటు డిపో ఉద్యోగులందరూ పాల్గొన్నారు.

## కల్లూరు మునిసిపాలిటీ పోరులో చివరి రోజు నామినేషన్ల జోరు

కల్లూరు ప్రభాత వార్త:

జనవరి 30 కల్లూరు మున్సిపల్ పరిధిలోని 20 వార్డు కౌన్సిలర్ల నామినేషన్ పర్వంలో మూడవరోజు సాయంత్రం మూడు గంటల కు మొత్తం 83 నామినేషన్లు దాఖలు అయినట్టు రిటైనింగ్ అధికారి తెలియజేశారు పార్టీల వారీగా, బిఎస్పి పార్టీ 3, బిజెపి పార్టీ 8, కాంగ్రెస్ పార్టీ 41, సిపిఐ పార్టీ 1, స్వతంత్ర అభ్యర్థులు 7 నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని ఎన్నికల రిటైనింగ్ అధికారి తెలియజేయడము, జరిగింది

# పట్నం వెళ్లే ప్రయాణికులతో ఆర్టీసీ ఆటలు

- హైదరాబాద్ బస్సులు ఏవీ?
- బస్సులన్నీ మేడారం జాతరకే
- పట్నం వెళ్లేందుకు ప్రయాణికులకు దారేది?
- స్పందన లేని ఆర్టీసీ అధికారులు




మల్యాల/ ప్రభాతవార్త:

కుంభమేళాను తలపించే విధంగా జరుగుతున్న మేడారం జాతర నేపథ్యంలో ఆర్టీసీ వేల సంఖ్యలో బస్సులు నడుపుతున్నా, రెగ్యులర్ రూట్లలో బస్సుల రద్దు వల్ల ప్రయాణికులు ఎదుర్కొంటున్న అవస్థలు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి, ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరానికి ప్రతి పల్లె నుండి ఏదో పనిమీద విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, వ్యాపారులు,నెలనెలా చెకప్ కు పెద్దఆస్పత్రులకు వెళ్లే రోగులతో పాటు, నిత్యజీవితంలో అనేక మంది వివిధ పనులపై ఆర్టీసీ పై ఆధారపడి బస్సు ప్రయాణం చేస్తారు, అయితే సమ్మక్క జాతర కు ఆర్డినరీ నుండి మొదలుకొని సూపర్ ఎక్స్ప్రెస్, లగ్జరీ, హైటెక్, రాజధాని ఏసి బస్సులను సైతం జాతర వైపు మళ్లించడంతో సాధారణ ప్రయాణికులకు ఇబ్బందులు మొదలయ్యాయి, ఏ బస్టాండ్ వెళ్లినా హైదరాబాద్ ,జేబీఎస్ బస్సులు మేడారానికే వెళుతున్నాయన్నా సమాధానమే వస్తుంది, వివిధ పనులపై హైదరాబాద్ నగరానికి వెళ్లేందుకు ఉన్న బస్సులు క్యాన్సిల్ కావడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు, విద్యావంతులు క్యాబ్ లేదా యాప్ లో హైదరాబాద్ వెళ్లే వాహనదారులు షేరింగ్ ట్రావెల్ సమాచారాలతో వెతుక్కుంటున్నారు, మామూలు మధ్యతరగతి ఆసుపత్రులకు వెళ్లే రోగులు, అత్యవసర పాటలు పై వెళ్లే ప్రయాణికులకు హైదరాబాద్ వెళ్లేందుకు బస్సులు లేక నానా ఇక్కట్లు పడుతున్నారు, కొన్ని డిపోలలో పేరుకు మాత్రం ఒకటి రెండు బస్సులను అడపా అది ఆన్లైన్ బుకింగ్ ద్వారా బస్సును నడుపుతుండగా, అది కూడా గ్యారెంటీ లేకుండా పోయింది, ఆర్టీసీ వెబ్ సైట్ లోరిజర్వేషన్ కి టికెట్ కన్ఫర్మేషన్ అయిన తర్వాత కూడా బస్సు క్యాన్సిల్ చేస్తున్నట్లు మెసేజ్లు పంపించి ప్రయాణికుల తో ఆర్టీసీ ఆటో ఆడుతున్నట్లు ప్రయాణికులకు విమర్శిస్తున్నారు, రిజర్వేషన్ బుక్ అయిన తర్వాత క్యాన్సిల్ చేయడం ఏమిటని కూడా ప్రశ్నిస్తున్నారు, ప్రయాణం సేఫ్ టికెట్ బుక్ అయిందనుకుంటే బస్ క్యాన్సల్ చేసినట్లు టికెట్స్ రిటన్ చేస్తామని మెసేజ్లు రావడంతో తమను ఆర్టీసీ అయోమయానికి గురి చేస్తుందని వారు తీవ్రంగా మండిపడుతున్నారు, అంతేకాకుండా, మల్యాల మండలం నూక పల్లి మోడల్ స్కూల్ విద్యార్థులకు తాటిపల్లి ,సర్వాపూర్, బలవంతపూర్ పల్లెలకు నడుపుతున్న ఆర్టీసీ బస్సులను కూడా ఒకేసారి రద్దు చేయడంతో, విద్యార్థులు సైతం బస్సు రద్దు తో నానా అవస్థలు పడుతున్నారు, జగిత్యాల బస్టాండ్ లో ఇటీవల ఆర్డినరీ బస్సును ఎక్స్ప్రెస్ బోర్డు వేసి నడపడం వివాదం చెలరేగింది, జగిత్యాల డిపో నుండి గంట గంటకు వెళ్లే హైదరాబాద్ బస్సు లు కంటి కి కనపడకుండా పోయాయి, హైదరాబాద్ నగరానికి వెళ్లే ప్రయాణికులు బస్సులు లేక కొందరు ప్రయాణాన్ని వాయిదా వేసుకోగా, అత్యవసర పనులపై వెళ్లేవారు వేల రూపాయలతో టాక్సీ కార్ లో వెళ్లాల్సి వస్తుంది, ఇక ఎలాగో చేరుకున్న ప్రయాణికులు హైదరాబాదు నుండి తిరిగి సొంత ప్రాంతాలకు రావాలంటే కూడా నరకం చూడాల్సి వస్తుందని ప్రయాణికులు వాపోతున్నారు, ప్రధాన నగరాలకు వెళ్లే బస్సులను పల్లె రూట్లో తిరిగే బస్సులను రద్దుచేసి ఉన్నవన్నీ జాతరకే పంపడంతో ప్రయాణికుల బాధలను పట్టించుకునే వారు లేకుండా పోయారు,,, ఆర్టీసీ అధికారుల సైతం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,

# బొగ్గు ఉత్పత్తితో పాటు సంక్షేమానికి పెద్దపీట

- జనవరిలో 59 శాతం బొగ్గు ఉత్పత్తి సాధన
- ఈ ఆర్థిక సంవత్సరంలో 87 శాతం లక్ష్య సాధన
- యువతకు నైపుణ్య శిక్షణ, ఉద్యోగ అవకాశాల దిశగా అడుగులు

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ఆధ్వర్యంలో ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు ఏరియాకు సంబంధించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై పత్రికా ప్రకటన విడుదలైంది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, జనవరి 2026 నెలలో 3,90,912 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 2,32,332 టన్నుల ఉత్పత్తి సాధించి 59 శాతం ప్రగతి నమోదు చేసినట్లు తెలిపారు. అధికారులు, ఉద్యోగులు సమిష్టిగా భద్రతతో పని చేయడం వల్ల ఈ స్థాయి ఉత్పత్తి సాధ్యమైందన్నారు. అలాగే జనవరి 30 నాటికి ఈ ఆర్థిక సంవత్సరానికి 36,93,312 టన్నుల లక్ష్యానికి గాను 31,95,303 టన్నుల ఉత్పత్తితో 87 శాతం పురోగతి సాధించినట్లు వివరించారు. జనవరి 3న తిలక్ నగర్లోని నైపుణ్యాభివృద్ధి కేంద్రం ద్వారా యువతీ యువకులకు విద్యుత్ గృహ వైర్ అమరికలో 30 మందికి, కంప్యూటర్ రూపకల్పనలో మరో 30 మందికి 45 రోజుల పాటు వృత్తి శిక్షణ అందించి శిక్షణ పూర్తి చేసిన వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అదే రోజున పరిధిలోని గనులు, విభాగాల్లో వినియోగానికి యూనిట్ రేటు విధానంలో అద్దె ప్రాతిపదికన వాహనాల నిర్వహణ కోసం ఎనిమిది వాహనాలకు ఒప్పందాలిచ్చేందుకు ఎనిమిది మంది ప్రధాన బిడ్డర్లు, 16 మంది ప్రత్యామ్నాయ బిడ్డర్లను ఎంపిక చేశారు. జనవరి 6న కార్మికుల క్రీడా సంఘం ఆధ్వర్యంలో సంస్థ స్థాయి హాకీ పోటీలను జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో ప్రారంభించారు. ఈ పోటీల్లో విజేతలను జాతీయ స్థాయి పోటీలకు పంపనున్నారు. జనవరి 7న సింగిరెడ్డి పల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ప్రభావిత గ్రామాల ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. జనవరి 9న ఏరియా-1 వర్క్ షాపును విద్యుత్-యంత్ర విభాగ డైరెక్టర్ సందర్శించి, ఉద్యోగులకు భద్రత, ఉత్పత్తిలో భాగస్వామ్యం, సంక్షేమంపై అవగాహన కల్పించారు. జనవరి 10న సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సేవా భవన్ వద్ద విక్రయ కేంద్రాలను ప్రారంభించారు. జనవరి 12న కొనుగోలు విభాగం ఆధ్వర్యంలో సివిల్ విభాగ అవసరాల కోసం అద్దె ప్రాతిపదికన వాహనాలు, కార్మికుల ఎంపికకు డ్రా నిర్వహించారు. జనవరి 13న జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఉద్యోగుల భవిష్య నిధి సమస్యల తక్షణ పరిష్కార లక్ష్యంతో 'ప్రయాస్' సమావేశం నిర్వహించారు. పెండెన్సీలు లేని స్థితి సాధించడమే ప్రధాన ఉద్దేశ్యంగా సమావేశం సాగింది. అదే రోజు ఇల్లందు క్లబ్‌లో గనుల భద్రతపై అవగాహన సమీక్ష సమావేశం నిర్వహించేందుకు గనుల భద్రత ఉన్నతాధికారులు ఇల్లందు గెస్ట్ హౌస్‌కు చేరుకున్నారు. రామగుండం పట్టణ పరిధిలోని 4.50 ఎకరాల ఖాళీ స్థలంలో 86 లక్షల రూపాయలతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పార్కు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి భూమి పూజ నిర్వహించారు. ప్రహరి గోడ, మట్టి నింపే పనులు ప్రారంభించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను జనరల్ మేనేజర్ జవహర్ లాల్ నెహ్రూ మైదానంలో ఘనంగా నిర్వహించారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని సమ్మక్క-సారలమ్మ వన దేవతల జాతర ఏర్పాట్లను జనరల్ మేనేజర్ అధికారులతో కలిసి పరిశీలించారు. సేవా సమితి సభ్యులు అమ్మవార్లను దర్శించి చీరలు, గాజులు సమర్పించి మొక్కులు చెల్లించారు. స్వంత గృహ నిర్మాణ రుణ పథకం కింద రుణం పొందిన 952 మంది ఉద్యోగులకు సుమారు మూడు కోట్ల ముప్పై నాలుగు లక్షల ఎనభై ఐదు వేల ఎనిమిది వందల నలభై తొమ్మిది రూపాయల వడ్డీని సంస్థ చెల్లించింది. పునరావాస పథకం కింద మాజీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు 6,329 కేసులు పరిష్కరించారు. అలాగే పదవి విరమణ పొందిన ఉద్యోగులకు గ్రాట్యుటీ, భవిష్య నిధి రిఫండ్, పెన్షన్, ఇతర ప్రయోజనాలు అందజేశారు. 2016 నుంచి ఇప్పటి వరకు వైద్య కారణాలతో సేవల నుంచి విరమించిన 1,837 మంది ఉద్యోగులకు కారుణ్య నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో 2025 సంవత్సరంలో 130 మందికి లబ్ధి చేకూరింది. సమిష్టి కృషితో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించి సంస్థ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జనరల్ మేనేజర్ పిలుపునిచ్చారు.

# ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి, ప్రభాతవార్త:



ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపల్ పరిధిలో గల 15 వార్డు లోని పలు వీధుల్లో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక హామీలు ఇచ్చి నెరవేర్చలేదని విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన నుండి ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని, మంత్రిగా సైతం ప్రజల మధ్యనే ఉంటున్నానని అన్నారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు తెలుపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, మున్సిపల్ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ శనివారం పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, నోడల్ అధికారులు శ్రీనివాసాచారి, జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ       మ్రాజం, భారతి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పరీక్షల తేదీల మార్పు

గోదావరిఖని ,ప్రభాతవార్త:

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పరిధిలో నిర్వహించనున్న యూజీ సీబీసీఎస్ పరీక్షల తేదీలను యూనివర్సిటీ అధికారులు మార్పు చేసినట్లు ప్రకటించారు. ఇంతకుముందు ఫిబ్రవరి 7 నుంచి 28 వరకు నిర్వహించాల్సి యూజీ మూడో సంవత్సరం (ఐదో సెమిస్టర్), యూజీ రెండో సంవత్సరం (మూడో సెమిస్టర్), యూజీ మొదటి సంవత్సరం (మొదటి సెమిస్టర్)పరీక్షలను ఇప్పుడు ఫిబ్రవరి 17 నుంచి మార్చి 10 వరకు నిర్వహించనున్నట్లు పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ బి. శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వెబ్‌సైట్‌లో సవరించిన టైం టేబుల్‌సవరించిన పరీక్షా టైం టేబుళ్లు యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు ఆయన వెల్లడించారు. హాల్ టికెట్లపై సూచనలుపరీక్షలు ప్రారంభానికి మూడు రోజుల ముందుగా విద్యార్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని, తాజా సమాచారానికి యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను నిరంతరం పరిశీలించాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు ఆదేశాలుపరీక్షల సజావు నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సవరించిన షెడ్యూల్ ప్రకారం చేపట్టాలని అన్ని పరీక్షా కేంద్రాలకు యూనివర్సిటీ అధికారులు ఆదేశాలు జారీ చేశారు.